## పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా  పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప దుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పనికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష  నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపమలన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము  విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310    Postal Concession: R&D/
RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 8    సంచిక: 09  హైదరాబాద్   2010  జనవరి   పేజీలు: 40

**Please visit :  www.srimeherbaba.com**    **వార్షిక సభ్యత్వం : రూ.100/-**

## 41వ అమరతిథి సందర్భంగా భావూజీ స్వాగతోపన్యాసం

# అమరతిథి విశిష్టత

బాబా ట్రస్టు, ఛైర్మన్ భావూ కల్చురి బాబా ప్రేమికులను ఆహ్వానిస్తూ పలికిన స్వాగతోపన్యాసం, భావూజీ ప్రసంగపాఠవాన్ని ఈసారి ముందుగా బాబా ప్రేమికులందరికీ అందజేశారు. అమరతిథి విశిష్టత గురించి భావూ ఉపన్యాసంలో పేర్కొన్నారు. భావూ ప్రసంగానికి తెలుగు స్వేచ్ఛానువాదం సంక్షిప్తంగా శ్రీ మల్లాది రామారావు, న్యూ ఢిల్లీ రాసి పంపారు. చదవండి. స్పందించండి. బాబా ప్రేమామృతాన్ని నలుగురికీ పంచండి.

* * *

"ప్రియతమ మెహెర్‌బాబా సశరీరులుగా మనల్ని కలవటం మానేసిన రోజుని అమరతిథి గుర్తుచేస్తుంది. అవతారుడు సర్వే సర్వత్రా వున్న వైనానికి అద్దం పడుతుందీ రోజు. ప్రియతమ బాబా భౌతికంగా మన మధ్యన లేకపోయినా తమ కార్యక్రమాల్ని యాథావిధిగా నిర్వహిస్తున్నారు. ఇది వారి విశ్వకార్యక్రమం. అది ఏమిటో మనకెవ్వరికీ అంతుబట్టదు. ఆ సంగతి అలా వుంచితే, బాబావారు సశరీరులుగా వున్నప్పుడు తమ కార్యక్రమాన్ని రెండు స్థాయిలో చేసేవారు. ఒకటి మనందరి కళ్ళకి కనిపించే భౌతిక ప్రపంచం, రెండవవది మన కళ్ళకి కనబడని ఆంతరంగిక ప్రపంచం ద్వారా తమ దగ్గరకి వచ్చిన అందరి సంస్కారాలనీ ఆయన తీసుకొనేవారు. తన వద్దకు రాని వారికీ ఈ వరాన్ని ప్రసాదించే వారు. సద్గురువులు ఐదుగురు. వీరి బాధ్యతలు దైవీ ప్రణాళిక ప్రకారం వుంటాయి. అవతారుని పని యావత్తు సృష్టినీ ఆధ్యాత్మికంగా ముందుకు ఒక్క త్రోపు త్రోయటం. ఈ పని సద్గురువులు వల్ల కాదు. వాళ్ళు చేయలేరు. అందుకనే భగవంతుడు మానవ రూపం ధరించి అవతరిస్తున్నది. ప్రపంచాన్ని ఆధ్యాత్మికంగా ముందుకు తీసుకువెళ్ళేది.

ముందుకు తీసుకు వెళ్ళటమేమిటి? ఒక్క త్రోపు తోయట మేమిటి? అవతారుడు ప్రాణి కోటి యొక్క చైతన్య స్థాయిని పెంచుతాడు. వాయు దశ నుంచి అన్ని దశల్లోని ప్రాణులకీ అవతారుని వరం లభిస్తుంది. రాయి, లోహం, కూరాకు పురుగు, చేప, పక్షి, జంతువు వంటి వివిధ దశల్లోని ఆత్మకీ, మనుష్యులకీ కూడా అవతారుడు వల్ల చైతన్య స్థాయి పెరుగుతుంది.

సద్గురువు కూడా చైత్య స్థాయిని పెంచగలడు. అయితే ఆయన మండలి (సర్కిల్) లో వారికి మాత్రమే అలా చేయగలడాయన. కుక్క, పిల్లి, చిలుక వంటి పెంపుడు జతువులకి కూడా సద్గురువు చైతన్య స్థాయిని పైకి త్రోయ గలడు. కానీ, అవతారునిలా, ప్రాణులందరకీ, ఆధ్యాత్మిక లబ్ధిని కల్గించలేడు. అందుకనే, అవతారుడు దిగి





వస్తున్నాడు. యావత్తు మానవాళికి ఆధ్యాత్మికోన్నతి కల్గిస్తున్నాడు. ప్రపంచంలో ఎన్నో మతాలున్నాయి. ఎందరో అవతార పురుషులున్నారు. ఒక్కో మతానికి వొక్కో అవతారుడు. మతాలు వేరైనా అవతారుడు ఒక్కడే. జొరాస్టరు, మెహెర్‌బాబా ఒక్కరే. ప్రతి యుగంలో భూమిపై అవతరిస్తున్న పరాత్పరుడు వొక్కడే. పేరు, రూపం, రంగు వేరు అంతే. అలా ఎందుకు అంటే, ఆయా కాలమాన పరిస్థితులకి తగ్గట్టుగా పై నుంచి దిగి వస్తాడు పరిస్థితులకి తగ్గట్టు ప్రవర్తిస్తాడు. ఐతే, ప్రజలకీ సంగతి అర్థం కాదు. ఒక్కటే అన్న భావన తెలీయక మతాల మధ్య అడ్డుగోడలు కట్టుకుని ఒకరిపై ఒకరు కత్తులు దూస్తాము. రక్తపాతం సృష్టిస్తాము. ఈ మతాల మధ్య వైరుధ్యం, పోరాటం – ఇద్దరు సోదరులు కొట్టుకోవటమే. ఒకరి నొకరు చంపుకోవటమే. మనం మతాల మధ్య బేధ భావం సృష్టించ కూడదు. ఈ వేళ అమరతిథి నాడు ఈ సంగతి మనం బాగా గుర్తుంచు కోవాలి. యుగ యుగాలుగా అవతరిస్తున్న దేవ దేవుడు ఒక్కడే నన్న నగ్న సత్యాల్ని మనం బాగా జ్ఞాపకం పెట్టుకోవాలి. మనం అదృష్టవంతులం. అందుకే మనకీ ఎరుక కలిగింది. మనం మతం వెనుక కాకుండా, ఈ మతాలు ఘోషించే సత్య సూక్తం వైపు కదిలి వెళ్ళాలి.

అవతారుడు శరీరం వదిలిపెట్టినా, సజీవంగానే వుంటారు. తమ విశ్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే వుంటారు. ఒక రోజా, రెండు రోజులా, వందేళ్ళ వరకూ అవతారుడు చురుకుగా పనిచేస్తూనే వుంటారు. ఈ కాలంలో మీరు పిలిచినా, పిలవక పోయినా మీకు సహాయం చెస్తాడు. అయితే వంద ఏళ్ళు అయ్యాక ఆయన విశ్రాంతికి వెళ్ళి పోతాడు. అప్పుడు కేవలం పిలిచితే పలికే దైవం – అవతారుడు.

బాబా సశరీరం వదిలి 41 సంవత్సరాలయింది. విశ్వ వ్యక్తీకరణ 59 సంవత్సరాలు పడుతుంది. ఈ వచ్చే 59 సంవత్సరాలు బాబా ఎప్పటిలానే మన మధ్య భౌతికంగా వున్నట్లుగానే వుంటారు. ఆ దరిమిలా మనస్ఫూర్తిగా పిలిస్తే పలుకుతారు. అవతారుడు సర్వ శక్తిమంతుడు. ఆయనకి రేపు లేదు. నిన్న అసలే లేదు. భగవంతునికి వున్నది కేవలం నేడు మాత్రమే. పరాత్పరుడికి అన్ని రోజులు నేటి క్రిందనే లెఖ్క. మరచిపోకండి. అమరతిథి కూడా అంతే. నిన్న, రేపు లేదు. అమరతిథికి కేవలం ఈ వేళ మాత్రమే. నిన్న, రేపు మరచి పోవాలి. అప్పుడే మనకి 'నేడు' ఈనాడుగా మారుతుంది.

## కొత్త కాలెండర్లు

అమరతిథి సందర్భంగా మెహెర్‌బాబా మూవింగ్ మీడియా మూడు రకాలు కొత్త సంవత్సరం కాలెండర్లు, జానకి, బాలసుబ్రహ్మణ్యంలు గానం చేసిన ఒక ఆడియో సిడిని విడుదల చేస్తున్నట్లు శ్రీ సుధాకర్ భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో తయారు చేసిన పలు ఆడియో సిడిలు కూడా సంగీత ప్రియులకు అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు

# యాప్రాల్‌లో ఏకాహం

## 7-2-2010 ఆదివారం

ఫిబ్రవరి 7వ తేది, ఆదివారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ సికింద్రాబాద్‌లోని ప్లాట్ నెం.32, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, సికింద్రాబాద్ - 500 087, (ఫోన్- 99595-53218) అవతారుని ఏకాహం ఏర్పాటు చేయడమైంది. దయచేసి బాబా ప్రేమికులందరూ వీలుచూసుకుని ఈ ఏకనామంలో పాల్గొనవల్సిందిగా శ్రీ మల్లాది కృష్ణానంద్ కోరుతున్నారు.

యాప్రాల్ చేరుటకు సికింద్రాబాద్ నుండి బస్సు నంబరు 24, 24బి (స్టేజి వాటర్ ట్యాంక్, ఆంధ్రాబ్యాంక్)ప్రతి ఐదు నిముషాలకు కలదు.

# మెహెరాబాద్‌కు రూట్

హైదరాబాద్ నుండి మెహెరాబాద్‌కు మీ సొంత కారులో వెళ్ళాలనుకున్నారా? ఐతే ఆ రూటు వివరాలు ఇలా వున్నాయి. దయచేసి పరిశీలించండి.

హైదరాబాద్ - పూనే- ఎన్.హెచ్.9 రహదారిలో ముందుగా కూకట్‌పల్లి, బి.హెచ్.ఇ.ఎల్. పఠాన్‌చెరువు, సదాశివపేట, జహీరాబాద్, హుమ్నాబాద్, ఉమర్గాం, నల్‌దుర్గ్, తుల్జాపూర్, ఉస్మానాబాద్ నుండి భీడ్ గ్రామానికి వెళ్ళే దారిలో భీడ్ కంటే ముందుగా- సుమారు 20 కి.మీ. ముందు 'భూమ్' గ్రామానికి వెళ్ళే రహదారిలో వెళ్తూ వయా జాంకడ్, అహ్మద్‌నగర్‌లకు చేరి, అహ్మద్‌నగర్ - డోండ్- రాష్ట్ర రహదారిలో నగర్ నుండి ఐదు కి.మీ దూరంలో మెహెరాబాద్ బాబా సమాధి వుంది.

హైదరాబాద్ నుండి మెహెరాబాద్ సుమారు 535 కిలోమీటర్లు. 10 గంటల పైబడి ప్రయాణం వుంది. ఇవికాక మరో రెండు మార్గాలున్నాయి. కాని ఈ మార్గం చాలా అనువైనదిగా చెప్పుకోవచ్చు. ఇటీవల పలువురు ప్రేమికులు మెహెరాబాద్‌కు కారులో వెళ్ళే రహదారి వివరాలు అడుగుతున్నారు. వారి విజ్ఞప్తులకు మన్నించి పలువురికి సౌలభ్యంగా ఈ వివరాలు ఇవ్వడమైంది.

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





సంపాదకీయం

# బాబా కృప

మనకు తెలియకుండానే కాలం దొర్లి పోతోంది.

అప్పుడే అమరతిథికి పిలుపు వచ్చేసింది.

నిరుటి కంటే ఎక్కువమంది మెహెరాబాదుకు వస్తారని అంటున్నారు.

అందుకనే ఎగువ మెహెరాబాద్‌లో మరో " న్యూ న్యూ సైట్" ఏర్పాటు చేశారు.

పాతకాలం వారికి నేటి ఏర్పాట్లు ఊహకు కూడా అందవు అంటే అతిశయోక్తికాదు.

అంత దాకా దేనికి, రెండు మూడేళ్ళ క్రిందట అమరతిదికి వెళ్ళినవారు సహితం, ఇంతలోనే ఇంత మార్పా అని ఆశ్చర్యపడుతున్నారు.

ఇలా జరుగుతుందని బాబా ఎప్పుడో చెప్పారని, బాబా ఉవాచని ఔపోసన పట్టిన పెద్దలు అంటారు. నిజమే! మనము చూస్తున్న వాస్తవం ఇది.

ఇటీవలి కాలంలో కొంతమంది "అమరతిథి రద్దీ తట్టుకోలేమని" అంటూ, ఫిబ్రవరి మొదటి వారంలోనో, చలి కాలం వెళ్ళాకో, మెహెరాబాద్‌కి వెళ్ళి ప్రభువు దర్శనం చేసుకుంటున్నారు. వాళ్లని తప్పు పట్టలేము. మనము ఏ పని చేసినా వెసులుబాటును బట్టి మనస్సు పెట్టి చేయాలి తప్ప, మొక్కుబడికి చేయకూడదని బాబావారు చెప్పిన దాఖలాలు మనకు "లార్డ్ మెహెర్"లో చాలా చోట్ల కనిపిస్తుంది.

మెహెర్ ప్రభు అవతార కాలంలో జనవరి నెలకు ఎంతో విశిష్టత వుంది.

బాబావారు చేత్తో వ్రాయటం ఆపేసి అక్షరాలు చూపించడం మొదలు పెట్టింది జనవరి నెలలోనే. అక్షర ఫలకం చేపట్టిందీ జనవరిలోనే.

"నేను చెప్పినట్లు చేయి. అలా చేస్తే, నీకు చింతలే వుండవన్న" భరోసా పలికింది జనవరిలోనే. "మీరు తెలుసుకోవలసింది, పాటించవలసింది ఏడు సృష్టి వాస్తవాలు తప్ప, పూజలు, పునస్కారాలు కాదు" అని చెప్పిందీ, ప్రేమ తత్వానికి భాష్యం చెప్పింది, ఈ జనవరి నెలలోనే. "ఇతరులను సంతోష పెట్టడమే అసలైన ఆనందం. కోపం బలహీనతలపైనే తెచ్చుకో, వంటి ఏడు "చిరు" సందేశాలు ఇచ్చిందీ జనవరిలోనే.

మనం ఈ సందేశాలు నిత్యం గుర్తుంచుకోవాలి.

ఇక ఆచరణ విషయానికి వస్తే, ఇది మన చేతిలో వున్నా లేనట్లే లెఖ్ఖ. ఎందుకంటే, ప్రభువు కృప లేనిదే మనం ఏ పనీ చేయలేం కదా ! ప్రభువు కృప కోసం తపిద్దాం. పరితపిద్దాం.

# మెహెర్ చాలీసా



హమీర్‌పూర్ బాబా ప్రేమికులు శ్రీ కేశవ నారాయణ నిగమ్ రాసిన మెహెర్ చాలీసాను ఈ సంచికలో ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించండి. అత్యంత భక్తి శ్రద్ధలతో మెహెర్ చాలీసాను గానం చేసే బాబా ప్రేమికులు ప్రతి బాబా సెంటర్‌లో ఎందరో వున్నారు. ఐతే, ఇటీవల కాలంలో **'చాలీసా'** అచ్చు ప్రతులు అలభ్యంగా వున్నాయి. అలాగే,'చాలీసా' గురించి బొత్తిగా తెలియదని చెప్పేవారి సంఖ్య అధికంగా ఉంది. ఆ కారణంగానే 'మెహెర్ చాలీసా' ఒరిజినల్ హిందీ ప్రతిని, హిందీలోని చరణాలను తెలుగులోను పాఠకుల సౌలభ్యం కోసం తిరిగి ముద్రిస్తున్నాం. ఈ విషయంలో అచ్చు తప్పులు సరిచూసి సహకరించిన శ్రీ ఆర్. రామచంద్రయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు. కాగా, శ్రీ ఎ. రాజగోపాల్, బెంగళూరు, 'మెహెర్ చాలీసా', బాబా ప్రార్థనలు- ఆరతి- కలిపి ఒక చిన్ని పుస్తకంగా ప్రచురించమని, అందుకు తగిన బిల్లు తానుగా చెల్లిస్తానని ఇటీవల తెలిపారు. ఇదొక మంచి స్పందన. త్వరలో తప్పక ముద్రించి అందరికీ అందుబాటులో ఉంచగలమని మనవి. అందాక, ప్రతి సెంటర్‌లో మెహెర్ చాలీసా పఠనం కోసం ఆయా సెంటర్‌లలోని కార్య నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయగల్గితే చాలా సంతోషం. **- ఎడిటర్**

## मेहेर चालीसा

### (केशव नारायण निगम द्वारा रजित)

| | | |
|---|---|---|
| हरि! परमत्मा ! अल्लाह ! | | హరీ! పరమాత్మా! అల్లాహ్! |
| अहुरमज्द ! गाँड ! यजदानहू ! | | అహూర్‌రామజ్ద్! గాడ్! యజదాన్‌హూ! |
| जय 'मेहेर' साहिबे- जमाँ । | | జయ్ 'మెహెర్' సాహిబే- జమా |
| जय जय निराली शानहू। | | జయ్ జయ్ నిరాలీ శాన్‌హూ |
| जय भक्त उनके मस्त उनके | | జయ్ భక్త్ ఉన్‌కే మస్త్ ఉన్‌కే |





| | | |
|---|---|---|
| खींच लाते जो उन्हे भूलोक पर ! | | ఖీంచ్ లాతే జో ఉన్‌హే భూలోక్ పర్ ! |
| धूल उनकी सिर लगाऊँ, हिये लाऊँ । | | ధూల్ ఉన్‌కీ సిర్ లగావు హియే లావూ |
| प्रेम के उनके सहारे 'मेहेर' को मैं पाया जाऊँ । | | ప్రేమ్‌కే ఉన్‌కే సహారే 'మెహెర్' కో మై పాయా జావూ |

***

| | | |
|---|---|---|
| जय बाबा ! जय अन्तर्यामी !, | | జయ్ బాబా! జయ్ అంతర్యామీ!, |
| जय अनन्त ! जय जगदाधार ! | | జయ అనంత్! జయ్ జగదాధార్ |
| पूरण ब्रह्म सनातन स्वामी, | | పూరణ్ బ్రహ్మ సనాతన్ స్వామీ, |
| अखिल विश्व के पालनहार !! | १ | అఖిల విశ్వకే పాలన్ హార్ !! |
| जय सौम्य मूर्ति! जय शुभ, | | జయ్ సౌమ్య మూర్తి! జయ్ శుభ్, |
| पावन ! जय मंगलकारी! | | పావన్! జయ్ మంగళకారీ! |
| भक्त जनन की आश एक, | | భక్త్ జనన్ కీ ఆశ్ ఏక్, |
| जय जय अनन्त लीलाधारी।। | २ | జయ్ జయ్ అనంత్ లీలాధారీ॥ |
| युग के राही धर्म सिपाही, | | యుగ్‌కే రాహీ ధర్మ్ సిపాహీ, |
| जय तप के भण्डार हरे ! | | జయ్ తపకే భండార్ హరే ! |
| दरस मात्र से गति सुधरै अरु, | | దరస్ మాత్ర్ సే గతి సుధరై అరు, |
| क्षार होंहिं अघपुञ्ज खरे।। | ३ | క్షార్ హోహి అఘపుజ్య ఖరే |
| निराकारं साकार रूप, | | నిరాకా సాకార్ రూప్, |
| जय नर- नारायण दोऊ ! | | జయ్ నర - నారాయణ్ దోవు! |
| भीतर बाहर सरग पतारन, | | భీతర్ బాహర్ సరగ్ పతారన్, |
| तुम्हें छोड नहिं कोऊ।। | ४ | తుమ్‌హే ఛోఢ్ నహీ కోవూ॥ |
| भक्तन के जय 'बाबा ! जय- | | భక్తన్‌కే జయ్ 'బాబా! జయ్- |
| जय बाबाजान के 'मेहेरवान' ! | | జయ్ బాబాజాన్ కే "మేహేర్ వాన్"! |
| उपासनी के भण्डारी जय | | ఉపాసనీ కే భండారీ జయ్ |
| है! सुर- कुल-पंकज भानु ।। | ५ | హై! సుర్- కుల్- పంకజ్ భాను ॥ |
| सिद्ध जनन के शहंशाह, | | సిద్ధ జనన్‌కే శహాంశా. |
| जय दिव्य सनातन ज्योती! | | జయ్ దివ్య సనాతన్ జ్యోతీ! |
| निर्विकार जय धर्म मूर्ति! | | నిర్వికార జయ్ ధర్మ మూర్తీ! |
| जय शान्ति अखण्ड विभूती।। | ६ | జయ్ శాంతి అఖండ్ విభూతీ॥ |
| तुम सम प्रीति करे से प्रानी, | | తుమ్ సమ్ ప్రీతీ కరే సే ప్రాణీ, |

| | | |
|---|---|---|
| तुम समान हुइ जाहीं। | | తుమ్ సమాన్ హుయి జాహీ, |
| जनम-जनम के पातक छूटें, | | జనమ్ జనమ్ కే పాతక్ ఛూటే |
| अ त मेहेरपद पाहीं ।। | ७ | అంత్ మెహెర్ పద్ పాహీ ॥ |
| व्याकुल मानव को हो तुम, | | వ్యాకుల్ మానవ్ కో హో తుమ్, |
| अब पार लगाने आये। | | అబ్ పార్ లగానే ఆయే। |
| देश जाति अरु धर्म रंग का, | | దేశ్ జాతి అరు ధర్మ్ రంగ్ కా |
| भेद मिटाने आये ।। | ८ | భేద్ మిటానే ఆయే॥ |
| जगती को दिखलाने शक्ती, | | జగతీ కో దిఖలానే శక్తీ , |
| भक्ती की फैलाने महिमा। | | భక్తీ కీ ఫైలానే మహిమా |
| प्रकट हुये शीरींमाई से, | | ప్రకట్ హూయే శీరీన్మాయీ సే, |
| सतजीवन की लेकर गरिमा ।। | ९ | సత్ జీవన్ కీ లేకర్ గరిమా॥ |
| मै गाऊँ क्या तुम्हरी महिमा, | | మై గావూ క్యా తుమ్ హరీ మహిమా, |
| शेष शारदा पार न पाहीं । | | శేష్ శారదా పార్ న పాహీ । |
| तुम हो अनन्त महिमा अनन्त, | | తుమ్ హో అనంత్ మహిమా అనంత్, |
| अन्त तुमहिं में सबहि समाही ।। | १० | అంత్ తుమ్హీ మే సబ్హీ సమాహీ |
| मर्यादा के राखन हित तुम, | | మర్యాదా కే రాఖన్ హిత్ తుమ్ |
| मर्यादा पुरुषोत्तम बन आये। | | మర్యాదా పురుషోత్తమ్ బన్ ఆయే |
| होकर अनन्त व्यापी दिगन्त‘ | | హోకర్ అనంత్ వ్యాపీ దిగంత్ |
| मर्यादा मे बँधकर आये ।। | ११ | మర్యాదా మే బంధ్కర్ ఆయే ॥ |
| तुमहिं बने गिरधर मीरा के, | | తుమ్హి బనే గిరిధర్ మీరా కే, |
| सूरदास के श्याम । | | సూర్దాస్ కే శ్యామ్ । |
| नरसी के थे सामलिया तुम, | | నరసీ కే థే సామలియా తుమ్ |
| तुलसीदास के राम ।। | १२ | తులసీ దాస్ కే రామ్॥ |
| ‘केशव’ के तुम प्रियतम बाबा, | | ‘కేశవ్’ కే తుమ్ ప్రియతమ్ బాబా |
| | | (కేశవ్ అన్నదగ్గర ఎవరి పేరు వాళ్ళు చదవాలి) |
| हिय में आन विराजे हो । | | హియే మే ఆన్ విరాజే హో |
| अमित कृपादृष्टी सेवक पर, | | అమిత్ కృపా దృష్టీ సేవక్ పర్ |
| मन-मन्दिर में राजे हो ।। | १३ | మన్ మందిర్ మే రాజే హో ॥ |
| तुमहिं परस जन्मन को पापी, | | తుమ్హి పరస్ జన్మ్ కో పాపీ |
| आज निहाल भयो रे । | | ఆజ్ నిహాల్ భయో రే । |





| | | |
|---|---|---|
| तुव पद - पंकज पाकर पावन, | | తు పద్ - వ్ పకంజ పాకర పావన్ |
| त्रय सन्ताप दह्यो रे ।। | १४ | త్రయ్ సంతాప్ దహ్యో రే ॥ |
| चाहूँ नहीं जगत का वैभव, | | చాహూ నహీ జగత్ కా వైభవ్ |
| ऋद्धि सिद्धि नहिं चाहूँ । | | శ్రుద్ధి సిద్ధి నహీ చాహూ |
| दुनियाँ दौलत माल खजाना, | | దునియా దౌలత్ మాల్ ఖజానా |
| तुमहिं पाय ठुकराऊँ ।। | १५ | తుమ్హీ పాయ్ టుకురావూ |
| चाहूँ सदा सलोनी मूरत, | | చాహూ సదా సలోనీ మూరత్, |
| यहै देख हरषाऊँ । | | యహై దేఖ్ హర్షావూ |
| इसको ध्याऊँ इसको गाऊँ, | | ఇస్కో ద్యావూ ఇస్కో గావూ |
| इस पर बलि-बलि जाऊँ ।। | १६ | ఇస్ పర్ బలి-బలి జావూ ॥ |
| श्रवण सुनैं तौ नाम तिहारो, | | శ్రవణ్ సునై తౌ నామ్ తిహారో |
| रसना तुव गुण गावै, | | రసనా తువ్ గుణ్ గావై |
| छोड जगत के फन्दे मनुवाँ, | | ఛోడ్ జగత్ కే ఫన్దే మనువా |
| एक तुमहिं को ध्यावै ।। | १७ | ఏక్ తుమ్ హీ కో ధ్యావై॥ |
| बसो मोर नैनन में ऐसे, | | బసో మోర్ నైనన్ మే ఐసే |
| तुमहिं छोड नहिं और लखाई । | | తుమ్హీ ఛోడ్ నహీ అవుర్ లఖాయీ |
| सुरति एक रट मेहेर नाम की, | | సురతి ఏక్ రట మెహెర్ నామ్ కీ |
| दूजो और न साई ।। | १८ | దూజో అవుర్ న సాయీ |
| जब जब जनम धरौं धरनी मे, | | జబ్ జబ్ జనమ్ ధరౌ ధరణీ మే |
| सगुण रुप को पाऊँ । | | సగుణ రూప కో పావూ। |
| सेवा भक्ती पूरी करके, | | సేవా భక్తీ పూరీ కర్కే, |
| निरगुण माहिं समाऊँ ।। | १९ | నిర్గుణ మాహి సమావూ |
| मैं चरनन को दास तिहारो, | | మై చరణన్ కో దాస్ తిహారో |
| निसदिन यहै मनाऊँ । | | నిసదిన్ యహై మనావూ |
| करो कृपा ऐसी ठाकुरजू, | | కరో కృపా ఐసీ ఠాకురజూ |
| तुव सेवा को पाऊँ ।। | २० | తువ్ సేవాకో పావూ |
| जब जब धरनी माहिं तुम आओ, | | జబ్ జబ్ ధరణి మాహి తుమ్ ఆవో |
| अधम उधारन स्वामी । | | అధమ్ ఉధారణ్ స్వామీ । |
| मोहिं अधम को भूल न जाना, | | మోహి అధమ్ కో భూల్ న జానా, |

| | | |
|---|---|---|
| हौं तुम्हार अनुगामी ॥ | २१ | హౌ తుమ్‌హార అనుగామీ ॥ |
| तुव सेवा भक्ती दर्शन हित, | | తువ్ సేవా భక్తీ దర్శన్ హిత్, |
| मैं हूँ नर तन पाऊँ । | | మై హూ నర్ తన్ పావూ । |
| पाइ प्रकाश तुम्हारो प्रभुवर, | | పాయి ప్రకాశ్ తుమ్‌హారో ప్రభువర్ |
| लीला देख जुडाऊँ ॥ | २२ | లీలా దేఖ్ జుడావూ॥ |
| तुलसी की मैं पाऊँ भक्ती, | | తులసీ కీ మై పావూ భక్తీ, |
| मीरा की वह मस्ती पाऊँ। | | మీరా కీ వహ్ మస్తీ పావూ। |
| झूम-झूम कर नाचूं सन्मुख, | | ఝూమ్-ఝూమ్ కర్ నాచూ సన్ముఖ్, |
| प्रेम के आँसु वहाऊँ ॥ | २३ | ప్రేమ్ కే ఆంసు బహావూ ॥ |
| भूल जगत सुध तन मन हू, | | భూల్ జగత్ సుధ్ తన్ మన్‌హూ |
| श्रीचरण टेक रह जाऊँ । | | శ్రీచరణ్ టేక్ రహ్ జావూ |
| तुम्हीं साध्य आराध्य बनो मम, | | తుమ్ హీ సాధ్య ఆరాధ్య బనో మమ్ |
| और कछू नहिं चाहूँ ॥ | २४ | అవుర్ కఛూ నహీ చాహూ ॥ |
| सूरदास की पाऊँ रसना, | | సూరదాస్ కీ పావూ రస్‌నా, |
| लीला तुव नित गाऊँ । | | లీలా తువ్ నిత్ గావూ, |
| निबल जान जो बाँह छुडाओ, | | నిబల్ జాన్ జో వాహ్ ఛుడావో |
| हिये बाँध रह जाऊँ ॥ | २५ | హియే బాంధ్ రహ్ జావూ ॥ |
| कबीरदास की मिलै फकीरी, | | కబీర్ దాస్‌కీ మిలై ఫకీరీ॥ |
| निसदिन अलख जगाऊँ । | | నిసదిన్ అలఖ్ జగావూ |
| जतन जतन से ओाढ चदरिया, | | జతన్ జతన్ సే ఓఢ్ చదరియా |
| जस की तस धर जाऊँ ॥ | २६ | జస్ కీ తస్ ధర్ జావూ ॥ |
| देह तजौं तौ काज तिहारे, | | దేహ్ తజౌ తో కాజ్ తిహారే |
| गती जटायू पाऊँ । | | గతీ జటాయూ పావూ |
| शान्तिमयी तुव गोद मिले, | | శాంతిమయీ తువ్ గోద్ మిలే |
| फिर धाम तिहारे जाऊँ ॥ | २७ | ఫిర్ ధామ్ తిహారే జావూ |
| शबरी के मैं बेर खिलाऊँ, | | శబరీ కే మై బేర్ ఖిలావూ |
| साग विदुर का लाऊँ । | | సాగ్ విదుర్ కా లావూ |
| खाओ प्रभुजी उसी प्रेम से, | | ఖావో ప్రభుజీ ఉసీ ప్రేమసే |
| वारी तुम पर जाऊँ ॥ | २८ | వారీ తుమ్ పర్ జావూ॥ |
| तरी अहिल्या गणिका सदना, | | తరీ అహల్యా గణికా సదనా |





| | | |
|---|---|---|
| तरेउ अजामिल भागी । | | తరేవు అజామిల్ భాగీ। |
| वाल्मीकि हू पार भये, | | వాల్మీకి హూ పార్ భయే, |
| जिन 'मरा-मरा' रट लागी ॥ | २९ | జిన్ 'మరా-మరా' రట్ లాగీ ॥ |
| ऐसहि भाग्य मिले मोहिं बाबा, | | ఐసహీ భాగ్య్ మిలే మోహి బాబా, |
| एक यहै वर चाहूँ । | | ఏక్ యహై వర్ చాహూ । |
| बन निषाद चरणोदक पाऊँ, | | బన్ నిషాద్ చరణోదక్ పావూ |
| युग-युग हेतु जुडाऊँ ॥ | ३० | యుగ్ యుగ్ హేతు జుడావూ ॥ |
| डयूढी का मैं बनूँ पहरुवा, | | డ్యూటీ కా మై బనూ పహరువా |
| निसदिन गश्त लगाऊँ । | | నిసదిన్ గశత్ లగావూ । |
| अन्जनि सुत सम करूँ चाकरी, | | అంజని సుత్ సమ్‌కరూ చాకరీ |
| तुव दर्शान नित पाऊँ ॥ | ३१ | తువ్ దర్శన్ నిత్ పావూ ॥ |
| देव दनुज मानव ऋषि मुनि सब, | | దేవ్ దనుజ్ మానవ్ రుషి ముని సబ్, |
| द्वार तिहारे आवैं । | | ద్వార్ తిహారే ఆవే । |
| नारदमुनि वीणा से पावन, | | నారద్‌ముని వీణా సే పావన్ |
| नाम तिहारो गावैं ॥ | ३२ | నామ్ తిహారో గావే ॥ |
| तूही ब्रह्मा तूही विष्णु, | | తుహీ బ్రహ్మ తుహీ విష్ణు, |
| शिव अनादि तूही मैं जानूँ । | | శివ్ అనాది తుహీ మై జానూ। |
| तूही इन्द्र बृहस्पति तूही, | | తుహీ ఇంద్ర, బృహస్పతి తుహీ, |
| त्रिभुवननाथ तुम्हीं को मानूँ ॥ | ३३ | త్రిభువన్ నాథ్ తుమ్‌హీ కో మానూ |
| जय सृष्टी के कर्त्ता धर्ता, | | జయ్ సృష్టీకే కర్తా ధర్తా, |
| जय प्रातिपालक त्रिभुवन के । | | జయ్ ప్రతిపాలక్ త్రిభువన్ కే । |
| दीनबन्धु हे दयासिन्धु । | | దీన బంధు హే దయాసింధు. |
| जय भक्त तुम्हारे तुम भक्तन के॥ | ३४ | జయ్ భక్త్ తుమ్‌హారే తుమ్ భక్తన్‌కే ॥ |
| जय प्रेम मूर्ति। जय शान्तिमूर्ति, | | జయ్ ప్రేమ మూర్తి। జయ్ శాంతిమూర్తి |
| जय दिव्यमूर्ति हे बाबा | | జయ్ దివ్య మూర్తి హే బాబా |
| जय पतितपावन भक्तवत्सल । | | జయ్ పతితపావన భక్త వత్సల |
| जय शक्तिपुन्ज हे बाबा ॥ | ३५ | జయ్ శక్తి పుంజ్ హే బాబా |
| जय अधम- उधारन विपद- विदारन, | | జయ్ అధమ్ ఉదారణ్ విపద్ విదారణ |
| तेज पुज्ज अविनाशी । | | తేజ్ పుంజ్ అవినాశీ । |
| पावन मूर्ति पूर्ण मर्यादा, | | పావన్ మూర్తి పూర్ణ మర్యాదా |
| जय घट-घट के वासी ॥ | ३६ | జయ్ ఘట్ ఘట్ కే వాసీ॥ |

| | | |
|---|---|---|
| ऐसी कृपा होइ मो ऊपर, | | ఐసీ కృపా హోయీ మో వూపర్ |
| विनय करौ कर जोरी । | | వినయ్ కరో కర్ జోరీ. |
| मन- मन्दिर मम छोड न जाना | | మన్ మందిర్ మమ్ ఛోడ్ న జానా |
| शरण पडा हूँ तोरी ॥ | ३७ | శరణ్ పడా హూ తోరీ |
| अटल रहे मम श्रद्धा भक्ती, | | అటల్ రహే మమ్ శ్రద్ధా భక్తీ |
| अटल रहे यह प्रेम की ज्वाला । | | అటల్ రహే యహ్ ప్రేమ కీ జ్వాలా। |
| जरत- जरत यामे जर जाऊँ, | | జరత్– జరత్ యామే జరజావూ |
| बुझे तभी यह पावन ज्वाला ॥ | ३८ | బుఝే తభీ యహ్ పావన్ జ్వాలా ॥ |
| जो ज्वाला प्रहलादहिं दीन्हीं, | | జో జ్వాలా ప్రహ్లాద హిం దీన్హీ |
| भनैं सन्त सब कोई । | | భనై సంత్ సబ్ కోయీ । |
| गिरि से गिरेउ अग्नि में डारेउ, | | గిరీ సే గిరేవు, అగ్నిమే డారేవూ, |
| साँच को आँच न होई ॥ | ३९ | సాంచ్ కో ఆంఛ్ నా హోయీ ॥ |
| ध्रुव सम निष्ठा अलच मिले. | | ధృవ్ సమ్ నిష్ఠా అలచ్ మిలే |
| जिन साक्षी है ध्रुवतारा। | | జిన్ సాక్షీ హై ధృవ్‌తారా |
| अमर मिलन हो प्रियतम तुमसे, | | అమర్ మిలన్ హో ప్రియతమ్ తుమసే |
| छूटे यह जग सारा ॥ | ४० | ఛూటే యహ్ జగ్ సారా ॥ |

# పాటలు- పుస్తకం

హైదరాబాద్ సెంటర్ బాబా ప్రేమికలు శ్రీమతి శివనాగేశ్వరి ప్రసాద్, శ్రీమతి లక్ష్మీ క్రిష్ణమూర్తి రచించిన పాటల పుస్తకం “మెహెర్ ప్రభువుకి హృదయాంజలి ” నవంబరు 14న హైదరాబాద్ జూబ్లిహిల్సు సెంటర్‌లో విడుదల చేయడమైంది. ఈ పుస్తకంలో కొన్ని పాటలతోపాటు భగద్వచనంలో అవతారుడు తెలిపిన దివ్య ప్రణాళికను తెలుగులో అనువదించి ప్రచురించడమైంది. బాబావారి సుమారు 60 సందేశాలులో వున్న ఈ చిన్ని పుస్తకం బాబా ప్రేమికులందరికీ అందుబాటులో ఉండేలా ప్రచురించినట్లు శ్రీమతి శివనాగేశ్వరి తెలిపారు. ఈ ప్రతులు అమ్మగా వచ్చిన నగదును జూబ్లీ సెంటర్ నిర్వహణ ఖర్చులకు అందజేస్తామని ఆమె అన్నారు. శ్రీమతి శివనాగేశ్వరి 2007 సంవత్సరంలో మెహెర్‌బాబా నామామృతం పుస్తకంలోని నామావళిని సుమారు 3 నిమిషాలు నిడివిగల ఆడియో సి.డిగా రూపొందించి కేవలం రు. 15/- బాబా ప్రేమికులకు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. సిడిలు పై వచ్చే రాబడి కోఠి సెంటర్ నిర్వాహణ ఖర్చులకు అందజేయాలని నిర్ణయించినట్లు ఆమె తెలిపారు.





# మెహెర్ మెగాడైరీ

శ్రీ బి. క్రిష్ణయ్య సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (రిటైర్డ్) సంకలనం చేసిన మెహెర్ ప్రేమికుల మెగా డైరీ రాష్ట్రంలో గల అన్ని బాబా సెంటర్లకు పోస్టులో పంపడమైంది. కాగా, ‘మెగాడైరీ’ ప్రతులని ప్రేమికులందరికీ ఆయా బాబా సెంటర్లలో అందుబాటులో వుంచవల్సిందిగా స్థానిక సెంటర్ కార్యనిర్వాహక సభ్యులను కోరుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# డా॥ ఎం.బి.వి.ఐ.ఆర్. శర్మ

డా॥ ఎం.బి.వి.ఐ.ఆర్. శర్మ గారు (91) అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటరు 2009 డిశంబరు లో బాబాలో ఐక్యమైనారు. 1967లో శ్రీ చాగంటి సుబ్బారావుగారు ఖమ్మంలో అసిస్టెంట్ ట్రజరీ ఆఫీసరుగా పనిచేసినపుడు వారు స్థానిక బాబా సెంటర్‌కు ప్రెసిడెంట్‌గా శ్రీ ఎం.బి.వి.ఐ.ఆర్.శర్మ కార్యదర్శిగా వున్నారు. శ్రీ చాగంటి, ఖమ్మం నుండి బదిలీపై వెళ్ళగా శ్రీ శర్మ, ఖమ్మం సెంటర్ అధ్యక్షులుగా వుండి సెంటర్ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన అవతారునికి సంబందించి ఇంగ్లీషులో వున్న పలు గ్రంధాలను తెలుగులో అనువదించి ఖమ్మం సెంటర్ తరపున ప్రచురించారు. వాటిలో ముఖ్యంగా

1. ప్రియతముడు చల్లగా చూస్తే (When He takes over) 2. దివ్య ప్రియతమునితో సంభాషణలు (Conversations) 3. భగవత్సందేశాలు (Them struck Music of Meher Baba God‘s Voice) 4. మృత్యువు అమరత్వము 5. సర్వోన్నతుడు (Highest of the High) 6. మెహెర్ దర్శన్ (తెలుగు – ద్విపదలో) – ట్రస్ట్ చైర్మన్, శ్రీ భావూజీ హిందీలో రాసిన బాబా జీవిత చరిత్ర 7. సేవా ధర్మంలో ప్రావీణ్యత **(Mastery in Servitude)** గ్రంధాలను ఆయన రాశారు. వీరికి హిందీ, ఇంగ్లీషు, సంస్కృత భాషలతోపాటు సంగీతంలోనూ మంచి ప్రావీణ్యత వుంది. శ్రీ శర్మ అవతారునిపై అనేక కీర్తనలు రాసి వాటికి స్వర కల్పన చేశారు. క్యాసెట్లు రూపొందించారు. వీరి మరణం ఖమ్మం సెంటరుకే కాకుండా తెలుగు ప్రాంతంలోని బాబా ప్రేమికులందరికి తీరని లోటు. **– ఆర్. రామచంద్రయ్య. ఖమ్మం.**

# రామాయం పేట

రామాయం పేట్ సెంటర్ బాబా ప్రేమికుడు శ్రీ కందుకూరి విశ్వనాధం (విశ్వం) గారు 16-12-2009 ఉదయం 3.30 ని॥ లకు బాబాలో ఐక్యమయ్యారు.

# శ్రీ కొల్లి రామారావు, విజయనగరం

విజయనగరం బాబా సెంటర్ ప్రేమికులు శ్రీ కొల్లి రామారావ్ బాబా ప్రేమికులందరికీ సుపరిచితులే. బాబా ప్రేమలో ప్రశాంత జీవితం గడుపుతున్న శ్రీ రామారావు గారికి ఇటీవల డిశంబరు 10న భార్యా వియోగం జరిగింది. తిరిగి, డిశంబర్ నెలలోనే అంటే డిశంబర్ 28న తన చిన్న కూతురు శ్రీమతి శశికళ (32) అకస్మాత్తుగా కన్నుమూశారు. గోరు చుట్టుపై రోకలి పోటుగా ఈ హఠాత్పరిణామానికి తట్టుకునే ధైర్యం శ్రీ కొల్లిరామారావుకు కల్గించాలని, మరణించిన వారి భార్యా, కుమర్తెల ఆత్మకు శాంతి చేకురాలని తెలుగునాటగల అన్ని బాబా సెంటర్లలోని బాబా ప్రేమికులందరూ సమిష్టిగా ప్రార్ధన చేయాలని మనవి. ఈ సందర్భంగా శ్రీ కొల్లి రామారావు రాసి పంపిన వారి మనస్సులోని మాటలు మెహెర్‌బాబా పాఠకులకు యధాతధంగా ప్రచురిస్తున్నాం. ఈ గడ్డు సమయంలో వారు ధైర్యంగా వుండాలని, బాబా నామస్మరణలో సేద తీరాలని, మెహెర్‌బాబా పత్రిక పాఠకులందరి పక్షాన మా ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేసుకుంటున్నాం.

**– ఎడిటర్**

# ఇది నా ప్రియతముని ఇచ్ఛ

**– కొల్లి రామారావు**

యుగావతారుడైన అవతార్ మెహెర్‌బాబాకు శత కోటి వందనాలు. బాబా తన ప్రేమికలకు తీయని గాయం చేస్తారు. అది మానకుండానే దానిని మరచి పోవడానికి మరో గాయం చేసి వారిని పరీక్షిస్తాడు– ఆ దివ్యప్రియతముడు. నాకు జరిగిన సంఘటనలే ఇందుకు సాక్ష్యం. 10.12.2009న నా భార్య శ్రీమతి కొల్లి వెంకటరత్నం ఆ దివ్య ప్రియతముని సన్నిధికి చేరింది. ఆమె నిత్యం బాబాను మౌనంగా ప్రేమించి తన ఆఖరి క్షణాల్లో బాబా నామాన్ని ఉచ్ఛరిస్తూనే అవతారునిలో ఐక్యమయింది. ఈ విషయం బాబా ప్రేమికులందరికీ తెలుసు. ఇదిలావుంటే నా ఆఖరి కుమార్తె శ్రీమతి శంబాన శశికళ 28.12.2009న బాబాలో ఐక్యమైంది. అలా గాయం తరువాత మరో గాయం తగిలాయి. ఇటీవలే శశికళ తన 32వ పుట్టినరోజు జరుపుకొంది. ఆమె తన చివరి ఘడియల్లో బాబా ఆమె చేత కూడా తన నామ సంకీర్త చేయించుకుని, అనంతరం తనలో ఐక్యం చేసుకున్నారు. అది కూడా హింధువుల పవిత్ర దినమైన వైకుంఠ ఏకాదశి రోజు –అమృత ఘడియలందు (28వ తేదీ ఉదయం 7.50 గంటలకు) అదే రోజు ముస్లింల పవిత్ర దినం మొహరం. డిసెంబర్ నెల క్రిస్టియన్ సోదరులకు పవిత్రమైన రోజులు. అంటే అన్ని మతాలకు అతీతుడైన అవతారుడు తన ప్రేమికులను ఎలా తనలో ఐక్యం చేసుకున్నాడనేందుకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? ఆఖరి ఘడియల్లో





ప్రేమికులచే బాబా తన నామాన్ని ఎలా ఆలపింజేస్తారో చూడండి. మా అమ్మాయి మఖ్య కార్యక్రమాలకు మాత్రమే బాబా సెంటరుకు హాజరవుతుంది. అయితే వీక్లీ గేదరింగ్స్‌కి హాజరయ్యేది కాదు. ఆమె మౌన ప్రేమికురాలు అందుకే అవతారుడు తనను చివరిసారిగా స్మరించుకునే అవకాశం ఇచ్చాడు. 27.12.2009 (ఆదివారం) రోజున బాబా సెంటర్‌లో జరిగే వీక్లీ గేదరింగ్స్‌లో పాల్గొనే చివరి అవకాశం ఆమెకు కల్పించారు. ఆ రోజున ఎట్టి పరిస్తితుల్లోనైనా సరే బాబా సెంటర్‌కి వెళ్ళితీరాలని తన అక్కయ్యకి ఫోన్ చేసి చెప్పింది. చల్లగాలి వల్ల ఇబ్బంది అవుతుందని చెప్పినా వినకుండా నాతో కలిసి సెంటర్‌కి వచ్చింది. నేను వేరే పనివుండడంతో సెంటర్ అధ్యక్షునితో కలిసి బయటకు వెళ్తూ ఆమెను సెంటర్ వద్ద వదిలి వెళ్ళిపోయాను. అప్పటికి కేంద్రంలో శశికళతో పాటు శ్రీ పి.రాజేశ్వరరావు అనే మరో ప్రేమికుడు మాత్రమే ఉన్నారు. సంకీర్తన చేసేవారు లేరు. శశికళకు పాటలు పాడడం రాదు. కాని అవతారుని ఇచ్ఛ చూడండి. శశికళతో ప్రేరణ కలిగించి మూడుపాటలు పాడించు కున్నారు. హారతి ఇచ్చిన అనంతరం ఇంటికి వచ్చి తన ఆనందానుభూతిని ఫోన్‌లో అక్కతో పంచుకుంది. మరుసటి రోజు డిశంబర్ 28న తెల్లవారు ఝామున 5 గంటలకు భర్తను డ్యూటికి పంపింది. ఉదయం 7.30 గంటలకు ఒంట్లో నలతగా ఉందని ఆమె ఇంటికి దగ్గర్లోనే ఉంటున్న నాకు ఫోన్‌చేసి ఓసారి రమ్మని చెప్పింది నేను వెళ్లేసరికే తలుపు గడియతీసి అక్కడే కుప్ప కూలి పోయింది. నేను కంగారుతో 108 వాహనానికి ఫోన్ చేసినా వారు వచ్చేటప్పటికే దివ్య ప్రియతముని సన్నిధికి చేరింది. ఆమె నాతో అన్న చివరి మాట 'నాన్న గారూ నన్ను డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళండి' అని మాత్రమే. ఇంతలో వచ్చిన నా కుమారుడు సురేష్ కుమార్ చేతుల్లోనే ఆమె తుది శ్వాస విడిచింది. శశికళ స్నేహితులకు, ఆత్మీయులకు ఆత్మ బంధువు. పెద్దల ఎడల మమతానుబంధాలు ఆమె సొంతం. తన వ్యక్తిత్వం సాహస గుణం, కలుపుగోలుతనం, నాయకత్వ లక్షణాలతో అందరికీ ఇష్టురాలైంది. పవిత్ర ఆత్మ ఉన్న నా కుమార్తెకు బాబా సత్వరం మోక్షం కల్పించారని నా అభిప్రాయం. ఆమె ధన్యురాలు. ఆమె మరణం బాబా ప్రేమికులను నిశ్చేష్టులను చేసింది. ఆత్మీయులు, అభిమానులు, కుటుంబ సభ్యుల మౌన రోధనకు గురయ్యారు. బాబా ప్రేమికుల ప్రార్ధనలు, సంకీర్తనల నడుమ ఆమెకు అంతిమ వీడ్కోలు పలికాం. ఈ విధంగా అవతారుడు నాకు భార్యా వియోగం అనే గాయం మానకముందే కూతురి మరణంతో మరో గాయాన్ని కలిగించారు. బాబా నిర్ణయం చూడండి. నా భార్య మరణం నాకు తీరని వేదన మిగిల్చింది. హఠాత్తుగా నా కుమార్తె మరణం నాకు మరింత వేదన మిగిల్చింది. అంటే చిన్న గీతను పెద్దగీత తీసేసినట్లు చేసింది. తల్లీ, కూతుర్లిద్దరికీ ఒకే ఊర్లో, ఒకే విధంగా సునాయాస మరణాన్నిచ్చి బాబా తన దగ్గరుకు తీసుకున్నారు. ఇదంతా ప్రియతముని ఇచ్ఛగానే నేను భావిస్తున్నాను.

# గాన గంధర్వుడు మధుసూధన్



మధుసూధన్ శ్రీధర్ పుండ్ అవతారుని సమక్షంలో కొన్ని వందల కీర్తనలు అవలీలగా ఆలాపించి, అవతారుని ప్రేమ,మెప్పు పొందాడు. ఆయన 2010 జనవరి 2న పూణేలో తుదిశ్వాస విడిచారు. గత కొద్దికాలంగా ఆయన అస్వస్థతతో వున్నారు. 1927 జూలై 10న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో గల ఓ చిన్ని గ్రామంలో ఆయన జన్మించారు. ఆయన సహజకవి, గాయకుడూను. బాబాపై తాను రాసిన అనేక పాటలకు స్వయంగా ఆయనే స్వరకల్పన కల్పించారు. 1948 ఆగస్టు 21న కొంతమంది స్నేహితుల ద్వారా మెహెర్‌బాబాను దర్శించుకున్న మధుసూధన్, అవతారునిపై అచంచల విశ్వాసంతో క్రమేణా తన ఇలవేల్పును మెహెర్‌బాబాలో దర్శించుకున్నాడు. మెహెర్‌బాబా ఎదుట పాటలు పాడే అవకాశం ఎన్నోమార్లు మధుసూధన్‌కు లభించింది. బాబావారి ఆదేశాల మేరకు మధుసూధన్ రాసిన పాటలను ఓ పుస్తకరూపంలో తొలిసారిగా 1955లో ప్రచురించారు. ఆ దరిమలా రెండవ సంపుటాన్ని 1962లో, మూడవ సంపుటాన్ని 1968లో ముద్రించారు. 2009లో అవతార్ మెహెర్‌బాబా పూణే సెంటర్‌వారు మధుసూధన్ రాసిన సుమారు 300 పాటలుతో **సంపూర్ణ మెహెర్ గీత్ ధారా** పేరిట ముద్రించారు.(ఈ పుస్తకం అవతార్ మెహెర్‌బాబా పూనే సెంటర్, 441/1 సోమవార్‌పేట, కె.ఇ.ఎమ్. ఆసుపత్రి వెనుక, పూణే- 411 011 ఫోన్. 020-26127846లో లభిస్తుంది.).మధుసూధన్ పాటలు చాలా వరకు బాబా ప్రేమికులందరి నాలుకలపై వున్నాయి. సగటు ప్రేమికుని చెవుల్లో మారుమ్రోగుతూనే వున్నాయి. ఆయన గానంలో ఏదో తెలియని ఆకర్షణ ఉంది. భగవంతుని ఎడల ప్రేమతో, ఆర్తితో గానం చేసే ఆయన తీరు విలక్షణమైంది. 1959 మే 14న పూణేలోని గురుప్రసాద్‌లో మెహెర్‌బాబా సమక్షంలో మధుసూధన్ వివాహం సుభద్రతో జరిగింది. శ్రీమతి సుభద్ర కూడా గొప్ప గాయకురాలు. వీరికి మెహెర్‌బాబా పెళ్ళి కానుకగా ఒక శాలువా బహుకరించారు. ఆ శాలువాను మెహెర్‌బాబాకు ఉపాసనీ మహరాజ్ బహుకరించారు. అంతటి విలువైన పెళ్ళి కానుక బాబా వేరెవరికి ఇచ్చి వుండలేదని పలువురు బాబా ప్రేమికులు అంటారు. వీరిరువురూ కలిసి బాబా సమక్షంలో పాడిన అన్ని పాటలు అమృత గుళికలే!! నేడు మధుసూధన్ - సుభద్రలు భౌతికంగా మన మధ్యన లేరు. కానీ వారి **గీతాలు అజరామరం!!**





కొత్త పుస్తకం నూతన సంవత్సర కానుక

# న మే భక్తః ప్రణశ్యతి

**అ**వతారుని సేవలో తరించి, ధన్యులైన ఓ 50 మంది బాబా ప్రేమికుల విశేష జీవన రేఖా చిత్రాలతో కూడిన ఒక చక్కని గ్రంధాన్ని **న మే భక్తః ప్రణశ్యతి** పేరిట - పలువురి బాబా ప్రేమికులకు, ముఖ్యంగా యువతరానికి ఉపయోగపడేలా, 400 పుటలతో, మెహెర్‌బాబా మాస పత్రిక రూపొందించింది. **కాగా, ఈ పుస్తకం అమరతిథి వేడుకలలో, జనవరి 31న** ఆవిష్కరింపజేయాలన్నది మా ప్రయత్నం.

ఇది బాబా ప్రేమికులకు నూతన సంవత్సర కానుక కావాలని మా ఆకాంక్ష.

**- మల్లాది కృష్ణానంద్.**

# ఆంధ్రా రెస్ట్‌హౌస్

అమరతిథి సందర్భంగా, ఆంధ్రా రెస్ట్‌హౌస్‌లో సుమారు 110 మందికి పైగా భోజన వసతి సౌకర్యాలు కల్పించనున్నామని కార్యదర్శి వై.యస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. క్రింది అంతస్థులో జీవిత సభ్యులకు, వృద్ధులకు, పై అంతస్థులో ఇతరులకు వసతి కేటాయించామని ఆయన అన్నారు. మొత్తం 30 మందికి మాత్రమే మంచాలు కేటాయించగలమని, మిగిలినవారందరికీ **సి, డి -** హాస్టలు మాదిరి బస ఏర్పాట్లు చేసామన్నారు. ఆంధ్రా రెస్ట్‌హౌస్ మొదటి అంతస్తు పనులన్నీ పూర్తిచేసి జనవరి 2న ఎంతో వేడుకగా ప్రారంభించామని ఆయన అన్నారు. ఆంధ్రా రెస్టు హౌసులో బసచేసేవారికి అమరతిథి టోకెన్లు, సమాధి దర్శన టోకెన్లు రెస్టు హౌసులోనే ఇచ్చే ఏర్పాట్లు చేశామని శ్రీ రావ్ తెలిపారు. 29.1.2010 నుండి1.02.2010 వరకు బస ఏర్పాట్లకై ఒక్కొక్కనికి రూ.100/- చొప్పున, భోజనం, టిఫిన్, కాఫీ/టీలకై రోజుకి రూ.75/- చొప్పున వసూలు చేయవలెనని ప్రతిపాదించినట్లు శ్రీ రావ్ చెప్పారు.

అమరతిథికి విచ్చేసే బాబా ప్రేమికుల కోసం ప్రత్యేక క్యాంటీన్ కూడా రెస్టు హౌసు ప్రక్కనే ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు శ్రీ వై.యస్.రావ్, సెక్రటరి, ఆంధ్రా రెస్ట్‌హౌస్, 09848111671, 09011751910 సంప్రదించగలరు.

**విజ్ఞప్తి**

ఈ అతిథి గృహం రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలు, సేవలు అందించే రీతిలో బాబా ప్రేమికులు తగిన విరాళాలు అందించగలరని శ్రీ రావ్ విజ్ఞప్తి చేశారు. జీవిత సభ్యత్వం రూ.25000/- గాను లేదా తమ వీలుని బట్టి విరాళాలు అందించగలరని ఆయన కోరారు.

# 2009 - పాత జ్ఞాపకాలు

గడచిన 2009 సంవత్సరం బాబా ప్రేమికులందరికీ ఎంతో ఘనంగా ముగిసింది. 2009 జనవరి నుండి డిశంబరు దాకా మెహెర్‌బాబా మాస పత్రికను తిరగవేస్తే ఎన్నో ఆసక్తికర వినూత్న బాబా కార్యక్రమాలు జరిగాయని తెలుస్తుంది. ప్రతి వారం జరిగే సత్సంగ్ కార్యక్రమాలు ఎప్పటిలా అన్ని ప్రాంతాల్లో- అన్ని బాబా సెంటర్లలో విశేషరీతిలో జరిగాయి. వీటికి తోడుగా, ఏడాది పొడుగూతా ప్రతి నెలా తెలుగునాట గల అన్ని జిల్లాలో గల ఏదో ఒక బాబా సెంటర్‌లో బాబా సహవాస్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున 2009 జనవరి నుండి డిశంబరు దాకా ఘనంగా జరిగాయి. ఆ వివరాలన్నింటినీ ఓసారి పరిశీలిద్దాం.

| | |
|---|---|
| 2009 జనవరి 4 | మెహెర్ నిలయం, విశాఖ, పునః ప్రారంభం |
| ఫిబ్రవరి 28 | మెహెరస్థాన్ కొవ్వూరు 46వ వార్షికోత్సవం |
| మార్చి 1<br>మార్చి 8<br>మార్చి 15 | గుంటూరు సెంటర్ వార్షికోత్సవం<br>మండపేట సెంటర్ 55వ వార్షికోత్సం,<br>మెహెరాబాద్‌లో ఆంధ్రా రెస్ట్‌హౌస్ ప్రారంభం |
| ఏప్రిల్ 26<br>ఏప్రిల్ 11,12, | ఖమ్మం సెంటర్ 46వ వార్షికోత్సవం<br>హమీర్‌పూర్- ఆంధ్రుల జాతీయ ప్రేమిక సహవాస్ |
| మే 9,10<br>మే 1<br>మే 3 | కర్ణాటక భైరమంగళ ప్రేమిక సహవాస్<br>కామారెడ్డి సెంటర్ 24వ వార్షికోత్సవం<br>రాజాం సెంటర్, శ్రీకాకుళం జిల్లా వార్షికోత్సవ |
| జూన్ 13,14<br>జూన్ 7<br>జూన్ 28 | తెట్టెకుంట సెంటర్ 7వ వార్షికోత్సవం<br>వర్ని సెంటర్ 6వ వార్షికోత్సవం<br>సిరిసిల్ల బాబా సహవాస్ - 26వ వార్షికోత్సవం |
| జూలై | ట్రస్టువారికి ఆర్థిక సహాయం అందించేందుకై -<br>**Mastery in Servitude** సంస్థ హైదరాబాదులో ఏర్పాటు |
| ఆగస్టు 2 | మెహెరస్థాన్ ధర్మశాల 4వ వార్షికోత్సవం |
| సెప్టెంబర్ 9<br>సెప్టెంబర్12,13<br><br>సెప్టెంబర్19,20<br>సెప్టెంబర్24,25 | విశాఖ సెంటర్‌లో ప్రత్యేక మహిళా సహవాస్<br>వాడియాపార్కులో బాబావారిచ్చిన ప్రజాదర్శనం కార్యక్రమాన్ని<br>పురస్కరించుకుని జూబ్లి సెంటర్, హైదరాబాద్‌లో బాబా సహవాస్<br>పావగడలో సహవాస్<br>కర్ణాటక రాష్ట్రం - పగడదిన్నె బాబా సెంటర్ వార్షికోత్సం |





| | |
|---|---|
| అక్టోబరు 2<br>అక్టోబరు 6,7<br>అక్టోబరు 10,11<br>అక్టోబరు 13-16<br><br>అక్టోబరు 31 | పెరికీడు 3వ వార్షికోత్సం<br>నల్గొండ జిల్లా మిర్యాలగూడా సెంటర్‌లో సహవాస్<br>నాగపూర్‌లో సహవాస్<br>హరిద్వార్ - మంజిల్ మాఫీ దాకా పాదయాత్ర, డూన్‌లో 60వ<br>నవజీవనం వార్షికోత్సవం-నాలుగు రోజుల బాబా ప్రేమికుల సహవాస్<br>బందరులో భారీ సహవాస్ |
| నవంబర్ 14<br>నవంబర్ 29 | హైదరాబాద్ జూబ్లి సెంటర్ 23వ వార్షికోత్సవం<br>రాజమండ్రి సెంటర్ ప్రథమ వార్షికోత్సవం |
| డిశంబర్ 5,6<br>డిశంబర్ 25 | నిజామాబాద్ సెంటర్ - 37వ వార్షికోత్సవ సహవాస్<br>ఏలూరు సెంటర్ 57వ వార్షికోత్సవ సహవాస్ |

**అలాగే 2009 జనవరి నుండి డిశంబరు దాకా ప్రతి నెలా ప్రచురించిన విశేష వ్యాసాలు- జీవన రేఖా చిత్రాలు- ఇలా వున్నాయి.**

అమరతిథి ప్రత్యేక వ్యాసం 2009 జనవరి నెల సంచికలోనూ, ఫ్రాన్సిస్ బ్రాబజాన్ ఫిబ్రవరి నెల సంచికలో, శ్రీమతి నోరి సీతమ్మ, శ్రీ మల్లాది గోపాల కృష్ణమూర్తి, ఆర్నవాజ్ (మార్చి), శ్రీ సమీర్ దిల్‌జాన్, శ్రీ శ్యాం కేరేవాలా (ఏప్రిల్), రుస్తుం ఫలహాతి (మే), మెహెర్‌బాబా మౌనం (జూన్), హాఫీజు (జూలై), శ్రీ రెంటాల (ఆగస్టు), శ్రీ ఎ.వి. రాఘవులు (సెప్టెంబర్), సర్మద్ - చారిత్రక వ్యాసం - ఔరంగజేబు- బాబా వారి వ్యాఖ్య (నవంబర్), శ్రీ ప్రతాప్ ఆహిర్, పూణే (డిశంబరు) నెలలో ప్రచురితమయి పాఠకుల విశేష స్పందన అభిమానాలు చూరగొన్నాయి.తెలుగువారి అతిథి గృహం, మెహెర్‌బాద్‌లో 2009 మార్చి 15 లో సర్వాంగ సుందరంగా అలంకరించుకుంది.2008 అక్టోబర్ 9న శంఖుస్థాపన జరిగిన తెలుగువారి అతిథి గృహం, 2010 జనవరి అమరతిథి నాటికి ఎందరో బాబా ప్రేమికులకు సహాయపడేలా మొదటి అంతస్థు పూర్తి చేసుకుంది. బాబా ప్రేమ- సేవలో శ్రీ వై.ఎస్ రావు అకుంఠిత దీక్షతో చేపట్టిన ఈ కార్యక్రమం, రాబోయే రోజుల్లో మరింత సేవలు అందించగలదని ఆశిద్దాం. ఇంకా విశేషాలుగా చెప్పుకోవాలంటే- జూలై నెలలో **GROWING UP WITH GOD** - పేరిట శ్రీమతి షీలా కల్చూరీ రాసిన పుస్తక ఆవిష్కరణ, అక్టోబరు నెలలో కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరదలు- హైదరాబాద్ సెంటర్ తరఫున బాధితులకు తగిన సహాయం- సెప్టెంబర్ 6న మెహెరాబాద్‌లో వుంటున్న బాబా ప్రేమికులు **ఎరికో**- దుర్మరణం- ముటుకూరు బాబా సెంటర్ నిర్మాణంల గురించి ముఖ్యంగా చర్చించుకోవాలి.

గతం భవిష్యత్తుకు మార్గదర్శకం, గట్టి పునాది కావాలి. గత ఏడాదిగా ప్రచురించిన అంశాలు, విషయాలపై మీ స్పందన ఆహ్వానిస్తూ... **-మల్లాది కృష్ణానంద్.** ❊



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

**బా**బా మరోమాట చెప్పారు. హెూరు హెూరుగా జరుగుతున్నప్పుడు అవతారుడిని నేను అని ప్రకటిస్తారుట.

రహస్య సమావేశం గురించి బాబా అంతగా చెప్పలేదు కానీ ఆ మీటింగ్ ముందు తీసుకొన్న జాగ్రత్తలు వివరించారు. జాగ్రత్తలా? ఎందుకూ? అంటే ఋషులు సశరీరంగా రావటంలేదు కాబట్టి జాగ్రత్తలు అవసరం. ఋషుల ఆత్మలు వస్తున్నప్పుడు వారి దారిలో ఎవరయినా తారసపడితే వాళ్ళకి కీడు జరుగుతుంది. ఇందులో మొహమాటం లేదు. కీడు ఫలానా రకంగా వుంటుందని చెప్పలేం. కొంతమంది ఋషుల వెంట పులి తిరుగుతుంది. వారికి పులి కాపలా అన్నమాట. హద్దు దాటి ఎవరూ రాకుండా చూస్తుంది పులి. తమ రాకపోకల వల్ల ఎవరికీ కీడు జరగకుండా ఋషులు తీసుకొనే జాగ్రత్త చర్య ఇది. అయినా ఎందుకయినా మంచిదని, బాబావారు గుస్తాద్‌జీని హెచ్చరించారు. గొయ్యిగది చుట్టు ప్రక్కలకి ఎవరూ రాకుండా చూడమన్నారట.

జనవరి 8వ తేదీన వసంత్ కూడా ఎక్కి ఎక్కి ఏడ్చాడు. ఈ కుర్రాడు కూడా ప్రేమాశ్రమంలో వుంటున్నాడు. ఇతని పూర్తి పేరు వసంత్ కిమ్‌బునే. బాబావారి ప్రేమ ప్రభావంలో పడి, భగవత్ స్పర్శ, దర్శనం కోసం మనస్సు కొట్టు మిట్టాడింది. ఆ బాధ కన్నీటి ప్రేమ ధారగా బయట పడింది. అప్పటికే చాలా మంది ఖోరుమన్నారు. అయితే వీళ్ళందరూ వొక చోట కూర్చోలేదు. తలో మూల వొంటరిగా కూర్చొన్నారు. పరాత్పరుడికి తమ మూగ రోదన వినిపిస్తున్నారు.

బాబా ఆశువుగా కవిత చెప్పారు.

ప్రేమ కోసం రోదిస్తారు కొందరు. హృద్యంగా వుంటుంది వారి రోదన.

లబ్ధి కోసం రోదిస్తారు ఇంకొందరు. నవ్వు తెప్పిస్తుంది వారి మనోవేదన,

అని వ్యాఖ్యానించారు.

సృష్టిగురించి అందరూ మాట్లాడుతారు. చరాచర జగత్తు అంటూంటారు కొందరు. అయితే సృష్టి ఎందుకు జరుగుతోందా తెలుసా? ఏ మాశించి సృష్టి జరుగుతోంది. ఇదొక చిక్కుప్రశ్న.



మెహెర్‌బాబా జనవరి 2010

అంతు చిక్కని ప్రశ్న.

బాబావారు చిక్కు ముడి విప్పారు. పిల్లలకి అర్థమయ్యేలా చెప్పారు.

వో పెద్ద రాజ ప్రసాదం వుందనుకోండి. రాజుగారు సింహాసనం పై కూర్చున్నారు. ఆ భవంతిని మూడు స్థంభాలపై కట్టారు. కిటికీలు లేవు. వొక్కటే తలుపు, గోడలు మాత్రం ఏడున్నాయి. వొకొక్క గోడని వొక్కో లోహంతో కట్టారు. మొదటిది ఇనుప గోడ. రెండవది తగరం గోడ, మూడవది వెండి గోడ, నాలుగవది బంగారు గోడ, ఐదవది రాతి గోడ, ఆరవది చెక్కలతో చేసిన గోడ, ఏడవ గోడ ముత్యాలతో కట్టిన గోడ.

ఆ భవంతి ఆవరణలో మూడు మడుగులున్నాయి. వొక కుంటలో నీళ్ళున్నాయి. రెండో కుంట పాలకుంట. ఇహ మూడవ కుంటకి వస్తే కమ్మని సువాసనలు వెదజల్లే గులాబీ జలాశయ దర్శనిమిస్తాయి.

మడుగులు దాటితే చిన్న దారి కనిపిస్తుంది. దారికి అడ్డంగా నిలబడినాయి ఏడు పులులు. ఆ దారిని కాపలా కాస్తున్నాయి ఇవి.

ఈ దారి కావలి వైపున పూల తోట వుంది. అందులో ఎన్ని రకాల పూవులో చెప్పలేం. ఒక్కోరకం పూవులన్నీ వోకో వరసలో వున్నాయి. ప్రతి వరస పూల చెట్ల పైన చిన్న పందిరి. ప్రతి పందిరి పైన పాములు కన్పిస్తున్నాయి.

పూల తోట దాటితే ఎడారి. ఎడారిలో నడుస్తూ పోగా పోగా నది దర్శనమిస్తుంది. పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహిస్తున్న నదికి ఆవల గల గట్టున మహా నగరం కన్పిస్తుంది. అక్కడికి చేరగలిగితే, గమ్యం చేరినట్లే.

ఈ ఉదాహరణ మీకు అర్థమయితే, వేదాంతసారం యావత్తూ మీకు అవగతమవుతుంది అని బాబా వారు ప్రేమాశ్రమం పిల్లలకి చెప్పారు. అప్పటికే బాగా ప్రొద్దు పోయిందని కామోసు రాజ ప్రాసాదం కథకి విశ్లేషణ చెప్పలేదు. కానీ అ పని చేశారు, లార్డ్ మెహెర్ రచయిత భావూ కల్చురి, తమ దైన శైలిలో రాజ ప్రాసాదం

కథకి వ్యాఖ్య చెప్పారు ఆయన.

భవంతిని ఏడవ భూమికలుగా అభివర్ణించవచ్చన్నారు. మూడు స్థంభాలు మూడు జగత్తులు- స్థూల, సూక్ష్మ, మానసిక ప్రపంచాలు. ఇహపోతే ఏడు గోడలు- ఏడు భూమికలు. మరి భవంతి ఆవరణలోని మడుగుల మాట ఏమిటి? అవి ఆత్మని శుద్ధి చేసే మడుగులు. వొక మడుగు నీటితో, ఇంకో మడుగు పాలతో, మరొకటి గులాబీ జలాలతో నిండి వున్నాయని బాబావారన్నారు కదా. అంటే ఆత్మ శుద్ధి మూడు రకాలుగా జరుగుతుందనుకోవాలి. మడుగుల కావలి దారికి కాపలా కాస్తున్న ఏడు పులుల సంగతికి వస్తే, అవి సంస్కారాలని **'ఓం స్వాహా!'** అంటూ మింగేస్తాయన్నమాట.

ఇహ అక్కడ కన్పిస్తున్న దారి - అది ఆధ్యాత్మిక మార్గం. పూదోటలోని పువ్వులు చక్రాలు, పూల పందిరిపై తిష్టవేసిన పాములు మాయ శక్తికి సంకేతాలు. తోట దాటాక కన్పించే ఎడారి ఏమీ లేని శూన్య దశకి తార్కాణం. ఈ దశనే మరోలా చెప్పాలంటే ప్రాపంచిక ఖర్మల నుంచి విముక్తి పొందాక దొరికే అనిర్వచనీయమైన అనుభూతి దశ. ఇహ ఎడారి చివరి కనిపించే నది, ఆరు, ఏడు భూమికల మధ్య దాటాల్సిన ప్రాంతం. నదిని దాటటం ఎంత కష్టమో, ఆరు- ఏడు భూమికల మధ్య దూరాన్ని దాటటమూ అంత కష్టమే. అయితే ఈ గండి దాటితే, మహా నగరంలో అడుగు పెట్టవచ్చు. అక్కడ వుండే వారు ఎవరూ? బ్రహ్మైక్యం పొందిన ఆత్మలు వుంటాయి అక్కడ. వేదాంత సారాన్ని ఎంత చక్కగా చెప్పారు బాబా.

అందుకనే,

**వేదాంత సారము- నీ ప్రేమ ప్రసాదము,** అంటూ వో తెలుగు కవి గాయకుడు బాబాని ప్రస్తుతించాడు.

బాబావారు రోజూ పిల్లలకి వో కొత్త సృష్టి రహస్యం చెపుతున్నారు. జనవరి తొమ్మిదవ తేదీన ఉదయం ఏడుంబావుకే క్లాసు మొదలయింది. పదిహేను నిమషాలసేపు ఏవో మామూలు సంగతులు ముచ్చటించారు.

సడన్‌గా, నిన్న సగంలో వదిలిపెట్టిన సంగతిని ఎత్తుకొన్నారు. పిల్లలు ఎప్పటిలా బాబా మాటల్ని శ్రద్ధగా వింటున్నారు. ఇంతలో ఏమయిందో, ఈ వాళ్టికి ఈ మాత్రం చాలులే అన్నారు. నాకు మూడ్ బాగా లేదన్నారు.

పిల్లలకి బాబా ఆంతర్యం అర్థం కాలేదు. వాళ్ళని మరింత తికమకపెడ్తూ బాబా ఇంకోమాట అన్నారు. లండన్ మహా నగరంలో వొక వ్యక్తి వున్నాడు. అతగాడు మూడు - నాలుగు భూమికల మధ్య వ్యక్తి. అతనితో మాట్లాడుతున్నాను. అతగానికి మార్గదర్శకాలు ఇవ్వాలంటే నాకు కొంత ఏకాగ్రత అవసరం కదా! అన్నారు.





ఆవేళ సాధక ఆశ్రమంలో గోపాల స్వామికి గొప్ప అనుభూతి లభించింది. తన గదిలో కూర్చొన్నడప్పుడు, ఒక్కసారిగా కళ్ళు మిరుమిట్లు గొలిపే వెలుతురు చూశాడు. ఆ వెలుతురు ఎంతగా మిరుమెట్లు కొల్పుతోందీ అంటే గోపాలస్వామికి కళ్ళు పోయినట్లనిపించింది. ఆ వెలుతురులో కలిగిన అనుభూతిని మాటల్లో చెప్పలేం. అదొక పరమానందం. మాటలకి అందని బ్రహ్మానందం. అది అంతటి మహత్తర దశలో కూడా గోపాలస్వామి బాబా నామ గానం చేశాడు. బాబా నామం చెప్పాలనుకోలేదుట. అసలు ఆ ప్రయత్నం చేయలేదుట. బాబా నామం అలా అనుకోకుండా నా నోట పలికింది అని స్వామి అన్నాడు.

మెహెరాశ్రమం పెద్ద పిల్లల్లో చెప్పుకోదగ్గ వాడు- అబ్దుల్లా పక్రావాన్. చదువు కోసమని ఆశ్రమంలో చేరాడు. బాబా దర్శనంతో, బాబా సంపర్కంతో అబ్దుల్లా జీవిత గమ్యం దశ, దిశ మారి పోయినాయి. అతనిపై ప్రభువు ప్రభావం బాగా పడింది.

భగవత్ మహిమను అబ్దుల్లా తెలుసుకోవాలని విధి రాశాడు కామోసు. అందుకనే ప్రేమ మధువు నరనరాల్లోకి ప్రాకి మత్తెక్కిస్తోంది. కళ్ళ ముందు కన్పిస్తున్న ప్రాపంచిక మాయని ఆ కుర్రాడు పట్టించుకోవటం లేదు. ఎంత అదృష్టవంతుడో. అబ్దుల్లా పక్రావాన్ కదూ!

పదకొండవ తేదీన బాబావారు ఎప్పటిలా ఆధ్యాత్మిక విషయాలు చెబుతున్నారు. ఆయన తమ గొయ్యి గదిలో కిటికీ దగ్గర కూర్చున్నారు. కిటికీకి ఎదురుగా, అరుగు మీద కూర్చున్నారు మండలివారు, ప్రేమాశ్రమం పిల్లలు.

నాకు అర్హులనిపించిన వారికి ప్రేమామృతం పంచుతాను. జీవితాన్ని సార్థకం చేసే మందును పోస్తాను. పిల్లలు గుర్తుంచు కోవాలి. భగవంతుడు వొక్కడే సత్యము. నిత్యము భగవంతుడుకి తప్ప మిగిలిన వాటికీ విలువ లేదు. కాబట్టి నేను చెప్పిన ప్రకారం నడుచుకోండి. సహనంతో శ్రద్ధా భక్తులతో వుండండి. లోహాల మిశ్రమంతో వున్న మిమల్ని మేలిమి బంగారంగా మారుస్తాను, అని బాబావారు చెప్తుంటే, అబ్దుల్లా మరో లోకం లోకి వెళ్లిపోయాడు. బాబావారి కిటికీలో వెలుతురు కనిపించింది. ఆషామాషీ వెలుతురు కాదు. వింత కాంతుల మెరుపు అది. ఆ వెలుతురును చూసి తట్టుకో లేక పోయాడు. కళ్ళు తిరిగి పడ్డాడు. వీడిని వెంటనే ఆస్పత్రికి తీసుకు వెళ్ళండన్నారు బాబా.కుర్రాడిని ఎత్తుకొని ఆస్పత్రికి తీసుకు వెళ్ళండన్నారు బాబా. కుర్రాడిని ఎత్తుకొని ఆస్పత్రికి, బయలుదేరారు మండలి వారొకరు. ఇంకొక ఇద్దరు వెంట కదిలారు.కొండ దిగువకి వెడుతున్న అబ్దుల్లావంక బాబా ప్రేమగా, లాలనగా చూశారు.

కాసేపయ్యాక బాబా తమ జాకెట్టు తీసేశారు. జనవరి నెల చలి కాలం కదా. అందుకని ఉన్నితో వేసిన జాకెట్టుని వేసుకొంటున్నారు. మరి ఈ వేళ ఎందుకు తీసేశారు.

చలివేయటం లేదా! జాకెట్టు తీసేస్తుంటే ఆశ్చర్య పడ్డ మండలి వారు, బాబా ఛాతీ పై చెమట చూసి మరింతగా ఆశ్చర్య పడ్డారు. శీతాకాలం చలిరోజుల్లో, బాబాకి ఇంత చెమట ఎందుకు పట్టిందా అని అనుకొన్నారు. అబ్దుల్లా పక్రవాన్‌ని బాబా ఆరవ భూమిక వైపు నడిపిస్తున్నారు. ఇది ఏమన్నా ఆషామాషీ పనా. అందుకనే బాబా అలసట చెందారు. వొళ్ళంతా చెమట పట్టింది. ఆరవ భూమికకి ఎదిగితేనే కదా, అబ్దుల్లా కోరుకొన్న భగవత్ దర్శనం లభించేది.

అక్కడ ఆస్పత్రిలో అబ్దుల్లో నిస్త్రాణగా పడుకొన్నాడు. భౌతిక చైతన్యం పోయింది. కళ్ళ తెరిచే వున్నాయి. కానీ ఏమి చూస్తున్నాడు, ఎటు చూస్తున్నాడో అంతు చిక్కటం లేదు. అలా నాలుగు రోజులున్నాడు.

అబ్దుల్లాని చూడ్డానికి ఎస్పన్దియర్ వేసాలి వచ్చాడు. పరిష్యా నుంచి వచ్చిన మెహెరాశ్రమ పిల్లలో ఒకడు ఇతగాడు.

**వేసాలి–** "ఏరా! అబ్దుల్లా! నేనెవరో తెలుసా!" అబ్దుల్లా కళ్ళు తెరిచాడు. మిత్రుడి కేసి చూశాడు. నెమ్మదిగా అన్నాడు. "ఆ! తెలుసు! నువ్వు ఎవరో.

**వేసాలి–** "అయితే చెప్పు! నేనవరో!"

**అబ్దుల్లా–** నువ్వా! నువ్వు బాబావి!

**వేసాలి–** (మంచం ప్రక్కన పడి వున్న అగ్గి పెట్టె తీసుకొని) ఇది చూస్తున్నావా! ఇది ఏమిటో చెప్పు!

**అబ్దుల్లా–** అదా! అది బాబా.

ఇలా వేసాలి ఎన్ని ప్రశ్నలు వేసినా, అన్నింటికీ అబ్దుల్లా జవాబు వొక్కటే. అతని నోట పలికి మాట వొకటే. **'బాబా'** అన్నమాట తప్ప మరోమాట రాలేదు. అతని ఎక్కడ చూసినా బాబానే కన్పిస్తున్నారు. అన్ని వస్తువులూ బాబాగా దర్శనమిస్తున్నాయి. బాబా కృపవల్ల ఆరవ భూమిక చేరిన అబ్దుల్లా భగవంతుడిని కనులారా చూస్తున్నాడు. ఈ స్థితిలోనే వుండిపోయేవాడేమో మరి. కానీ బాబా ఐదవ రోజు నుంచి అతనికి కొంచెం కొంచెంగా పరిసరాల చైతన్యాన్ని ప్రసాదించారు.

అబ్దుల్లాకి ఏనీమీ చేయండి అన్నారు. ఏనీమా చేశాక కొంచెం కొంచెంగా పరిసరాలు తెలిసి రాసాగాయి.

బహుశా నాల్గో రోజునో, అయిదో రోజునో, అబ్దుల్లా గట్టిగా ఏడవ సాగాడు. హృదయ విదారకంగా వుందాతని ఏడుపు. అతని వ్యధ కళ్లలో కనిపించింది. కన్నీటి ధారల్లో కనిపించింది. ప్రపంచంలో ఎవరూ ఇతనిలా వ్యధ చెందలేదనిపించింది. పరాత్పరుని దర్శనం పూర్తి చేసుకొని స్థూల భౌతిక ప్రపంచంలో అడుగుపెడుతున్నాడు.





ఆరవ భూమిక నుంచి దిగి వస్తుంటే, మనస్సు భరించ లేకపోతోంది. భగవదర్శనం మళ్ళీ ఎప్పుడు కలుగుతుందో తెలీదు. ఆ ఎడబాటును తట్టుకోలేకపోతున్నాడు. ఆ బాధకి ప్రతిరూపమే మనం చూస్తున్న కన్నీటి ధార.

అబ్దుల్లాని క్రిందికి దిగి రావాలన్న బాబా వారే నిర్ణయించారట. ఈ సంగతి దరిమిలా తెలిసింది. ఆరవ భూమిక నుంచి మామూలు చైతన్య స్థితికి అతడిని తీసుకు వచ్చింది బాబావారే.

అబ్దుల్లాకి స్థూల చైతన్యం వచ్చాక కూడా కళ్ళలో వింత మెరుపు కన్పిస్తోంది. బాబావారిని నిరాకారుడిగా, సాకార రూపుడిగా చూసి తరిస్తున్నాడు. బాగా బలహీన పడ్డాడు. బాబా ఆజ్ఞపై, అబ్దుల్లాని గొయ్యి గదికి తీసుకు వచ్చారు. ఆ చిన్నారిని బాబా ముద్దాడారు. కొత్త కఫినీ (పొడవాటి చొక్కా) తొడిగారు. ఈవాళ నుంచి నీ పేరు మార్చేసున్నా. నువ్వు ఇహ ఛోటా బాబావి అన్నారు.

అబ్దుల్లా కళ్ళలో ఆనందం తొణికసలాడింది.

**'ఛోటా' అనంటే చిన్న. 'బుల్లి' – అని అర్థం.**

అందువల్ల మన చిన్నారి అబ్దుల్లాగారు బుల్లి బాబా, చిన్న బాబా అయ్యారు.

బాబా దగ్గరే వుండాలన్న మరో ముగ్గురు కుర్రాళ్ళు వువ్విళ్ళూరారు.

వాళ్ల పేర్లు– రామాజీ, లోభాజీ, రాజారామ్.

'మమల్ని క్లాసుకి పంపకు బాబా.

నీ దగ్గరే వుంటాము. నిన్ను వదిలి వుండలేము', అని వేడుకొన్నారు. ప్రేమ మూర్తి వాళ్ళ కోర్కెని త్రోసి పుచ్చలేదు.

'సరే! నా దగ్గరే వుండండి!' అన్నారు. అలా జనవరి 16వ తేదీ నుంచి రామాజీ, లోభాజీ, రాజారామ్‌లు బాబా దగ్గరికి చేరారు.

ఆవేళ్టి నుంచి బైదుల్‌కి ప్రొమోషన్ దొరికింది. ప్రేమాశ్రమం మానేజర్ నుంచి ప్రేమ్ మాస్టర్ అయ్యాడు.

మర్నాడు (జనవరి 17వ తేదీ) మధ్యాహ్నం ఎప్పటిలానే బాబావారు పిల్లలకి మండలి వారికీ కొన్ని ఆధ్యాత్మిక విషయాలు చెప్తున్నారు.

అప్పుడు గోడ గడియారం రెండు కొట్టింది.

ఇంతలో బైదుల్ విసురుగా వచ్చాడు. అన్నం గిన్నె తెచ్చాడు "బాబా! చూడండి! ఈ అన్నం ఎలా వుందో! అన్నం సరిగా వుడకలేదు.

మీరే చూడండి! ఇదీ మన ఛగన్ నిర్వాకం, అన్నాడు. **– సశేషం**

# ప్రభుస్తుతి

**-ఆచార్య జె.ఎస్. రాథోడ్.**

మెహెర్‌బాబా మానవాళికి రెండు అపురూపమైన కానుకలు ఇచ్చారు. అవి ఏమంటే – మనం నిత్యం పారాయణ చేసే 1. పర్వద్విగార్ ప్రార్థన 2. పశ్చాత్తాప ప్రార్థన.

పర్వద్దిగార్ ప్రార్థనను విశ్వ ప్రార్థన అనీ, ప్రభుస్తుతి అని అంటారు. ఇది పరాత్పరుడిని ప్రార్థిస్తూ భక్తుడు ప్రభు గానం చేయడమని మనకు తెలుసు. పరాత్పరుడే ప్రార్థనల్ని ఇవ్వటం మాత్రం ఏ అవతార కాలంలోనూ జరగలేదు. మెహెర్‌బాబా అవతార కాలంలో అలా జరిగింది. ఇది మన అదృష్టం. మీకు తెలుసుగా, బాబావారి సమక్షంలోనే పర్వద్దిగార్ ప్రార్థన, పశ్చాతాప ప్రార్థన చేసేవారు మండలివారు, తదితరులు. ప్రార్థన చెస్తుంటే మౌన మూర్తి మౌనంగా ఆ నివేదన స్వీకరించేవారు. మరి ఇలా ఏ అవతారకాలంలోనూ జరగలేదు. కలియుగ అవతారుని విశిష్ఠత ఇది.

బాబావారి విశ్వ కార్యక్రమంలో ఈ రెండు ప్రార్థనలకీ ప్రముఖ స్థానం వుందని బాబా ప్రేమికుడు బాలనాటు అంటారు. ఆయన తెలుసుగా మీకు. కురుద్వాడిలో పుట్టి, బడి పంతులుగా జీవితమారాంభించి, అవతారుని సన్నిధి చేరి, సేవించి, కీర్తించి తరించిన అదృష్టవంతుడు ఆయన. బాబావారి సమాధి విశిష్టతపై వో పుస్తకం వ్రాశారాయన. ఆ పుస్తకంలో బాబా వారిచ్చిన రెండు ప్రార్థనల గురించి ప్రస్తావించారు. ఏకాంతవాసం, ఉపవాస దీక్షలతో అలసిపోయి కూడా, నిలబడే శక్తి లేకపోయినా సరే, ఏరుచ్‌ని ప్రార్థనలు బిగ్గరగా చెప్పమని బాబా ఆదేశించే వారు. నెమ్మదిగా చెప్తున్నావ్. కాస్తంత వేగంగా చెప్పమని బాబా తొందరపెట్టేవారు. పాపం ఏరుచ్ పాఠం అప్పగిస్తున్నంత బిగిని ప్రార్థన చేశాడు. అయినా బాబావారికి అతని స్పీడు సరిపోలేదు. ఇంకాస్తంత స్పీడుగా ప్రార్థన చెప్పమని సంజ్ఞ చేశారు. సరే, ఏం చేస్తాడు. పరాత్పరుని ఆజ్ఞ కాదనగల ధైర్యం వుందా అతనికి? రైలు పరుగెడుతున్నంత వేగంగా చేశాడు ప్రార్థన. అంత స్పీడుగా ప్రార్థనలు చేస్తున్న తనకే నవ్వు వచ్చింది. ఏమిటీ, ఇలా పరుగెడుతున్నానని అనుకుంటూ, నవ్వు ఆపుకోలేక, పకపకా నవ్వేశాడు. ఇంతలోనే సంభాళించుకొని, ప్రార్థనలు చదవడం పూర్తయ్యాక ఏరుచ్ తలదించుకొన్నాడు. తల ఎందుకు దించుకొన్నాడంటే, బాబావారి చివాట్లకి, నేను తయారని చెప్పక చెప్పడమే. బాబావారు ఏరుచ్‌ని మొహం వాచేలా చివాట్లు పెట్టారు.

నేను ఏదో సరదాకి స్పీడుగా చెప్పమన్నాననుకొన్నావు. అంతేకానీ ఎందుకు అలా చెప్పమన్నానో వూహించావా? నేను శారీరకంగా ఎంత బాధ పడుతున్నానో నీకు తెలీదు. నీకు తెలిసివుంటే ఇలా నవ్వవు. నా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిలో ప్రార్థనల్లో పాల్గొనటం నాకేమీ సరదా కాదు. ఇంకో మాట. ఈ మాట మరచి పోవద్దు. మానవాళికి నేనిచ్చిన వరాలు ఈ రెండు ప్రార్థనలు. ఎవరు, ఎక్కడ, ఎప్పుడు నా ప్రార్థన చేసినా, వారు





ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్తారు. ఎందుకో తెలుసా? అలా ప్రార్థన చేస్తున్నవారి చెంత, నేను వుంటాను. ప్రార్థన చేసేటప్పుడు ఈ నా వునికి వొక్కటే ముఖ్యం. ఇంకేమీ కావు. స్పీడుగా ప్రార్థన చెప్పు, నెమ్మదిగా చెప్పు, ఎలా చెప్పినా వొక్కటే. మనస్సు పెట్టి ప్రార్థన చేసినా, చేయక పోయినా కూడా ఫలితం వొక్కటే. ఇక్కడ కావాల్సింది ప్రార్థన చేయడం ముఖ్యం. ఎవరు ప్రార్థన చేసినా వారి దగ్గర నేను వుంటాను. ఎక్కడ ప్రార్థన చేసినా, అక్కడ నేను వుంటాను. ప్రార్థన చేసిన వారికి ఆధ్యాత్మిక లబ్ధిని ప్రసాదిస్తాను అని చెప్తూ, బాబావారు ప్రార్థనల్ని టెలిఫోనుతో పోల్చారు. ఇది ఎలాగంటే, ఎవరితోనైనా ఫోనులో మాట్లాడాలంటే ఏం చేస్తాం. ఫోనుపై నెంబర్లు నొక్కుతాము. వెంటనే కనక్షన్ దొరుకుతుంది. అవతలి వారు ఫోను తీసి, హలో అంటారు. మనం మాటల్లో పడ్తాం. అవునా! అలాగే, బాబా వారి ప్రార్థనలు టెలిఫోను నెంబర్ల వంటివి. ఈ నెంబర్లని నొక్కితే, అంటే, ప్రార్థన చేస్తే, మన మనో సందేశం, సర్వాంతర్యామిని చేరుతుంది. మెహెర్‌బాబా సర్వాంతర్యామి కదా! ఆయన్ని స్మరిస్తేనే చాలు, ఆయన మన దరి చేరతాడు.

ఇంతకూ ఏరుచ్ అనుభం ఎప్పటి మాట అని కదూ మీ ప్రశ్న. ఇది 1966– 1967 ప్రాంతంలో జరిగింది. మెహెర్‌బాబా 1966 నుంచీ ఏకాంతవాసం వున్నారు. అన్ని చైతన్య భూమికల్లో విశ్వ కార్యక్రమాన్ని నడిపించారు. ఇది చాలా శ్రమతో కూడిన పని అని బాలనాటు తమ పుస్తకంలో వ్రాశారు. "శ్రమతో కూడినది విశ్వకార్యక్రమం కావటం వల్ల బాబా బాగా అలసిపోయేవారు. ఆయన్ని చూస్తే నిస్త్రాణ ఆవరించినట్లుండేది. అయినా సరే ప్రతి రోజూ ప్రార్థనలు ఆయన సమక్షంలో చేయాల్సిందేనని బాబా ఆదేశం అని బాలనాటు అన్నారు.

తాము ఏ రోజుకి అనుకొన్న పని ఆవాళ్టికి అయిపోగానే, బాబావారు ప్రార్థన చెయమనేమారు. ఏరుచ్ ప్రార్థనలకు రెడీ కాగానే, మేం చేతులు, మొహం కడుక్కొని వచ్చేవాళ్ళం. బాబా సాద్రా వేసుకొనివుంటే సాద్రా, లేదా కోటు ధరించివుంటే కోటునీ సవరించుకొని, చేతులు జోడించి నిలబడే వారు. ఏరుచ్ ప్రార్థన చెప్తున్నంత సేపూ బాబావారు కళ్ళు మూసుకొని వుండేవారు. బాబావారి ఏకాంతవాసం 1966లో మొదలైంది. 1967లో కూడా కొనసాగింది. ఈ ఏకాంతవాస దీక్ష, విశ్వ కార్యక్రమం బాబాని బాగా కృంగ దీశాయి. అలసటతోపాటు, కారు ఆక్సిడెంట్‌లవల్ల భరించలేనంత నెప్పితో నిలబడటం కష్టంగా వుండేది. ఆయన ఎక్కడ పడిపోతారోనని ఎవరో వొకరం బాబా ప్రక్కన నిలబడేవాళ్ళమని బాలనాటు అన్నారు. అటువంటి పరిస్థితుల్లో కూడా బాబా ప్రార్థనలు చెప్పమనేవారు. ఇందాక చెప్పానే ఏరుచ్ ప్రార్థనలు చెప్పిన వైనం అప్పటిదన్నమాట. ఏ మతం వారి ప్రార్థనలు చేసినా తనకే చెందుతాయని బాబా అన్నారు. ఇది 1933 దశకం నాటి మాట. అప్పుడు బాబా **ముద్రే** (ఇప్పుడు పాకిస్థాన్‌లో వుంది)అనే వూళ్ళో వో చర్చికి వెళ్ళారు. పశ్చిమ దేశీయులు కొంతమంది బాబా వెంట వున్నారు. వాళ్ళతో బాబా చెప్పారు– అన్ని ప్రార్థనలు నా దగ్గరకే వస్తాయి. క్రైస్తవుడు చేసినా, ముస్లిం చేసినా, యూదు చేసినా – ప్రార్థన, ప్రార్థనే. ఆ ప్రార్థనలో వేడికోలు వొక్కటే. అందరి తపన ఆ దేవ దేవుని

చేరుకొందామనే. ఆ పరాత్పరుడు కళ్ళకి కనబడడు. అదీ విశేషం అన్నారు. బాబా వారి జీవితంలో వో సంగతిని మీరు గమనించి వుండాలి. వారి జీవితంలో ప్రముఖ ఘట్టాలు ఎదురైన ప్రతిసారీ ప్రార్థన చేయించేవారు. ఆ ప్రార్థన బాబావారిచ్చిన ప్రార్థన కావచ్చు లేదా ఇంకో మతం వారిదయినా కావచ్చు. మీ మతం ప్రకారం, మీకు నచ్చిన ప్రార్థన చేయమనే వారు బాబా. ఇలా ఎందుకు చేసేవారంటారా? బహుశా, ఇదంతా మండలికీ, ప్రేమికులకీ ఇచ్చిన వో తర్ఫీదు అనుకోవాలి. భగవంతునితో అనుసంధానానికి, మనస్సు మొర వినిపించడానికి ప్రార్థన ఉత్తమ మాధ్యమమని బాబా తెలియజెప్పేరు అనుకోవచ్చు. ప్రార్థన వల్ల, భగవంతుడితో మధ్యవర్తుల పని లేదు. భగవంతుని దరి చేర్పించ గల గొప్ప సాధనం ప్రార్థన. ఈ మాట మనకి బాబా నోట వో పుస్తకంలో వినిపిస్తుంది. సి.డి.దేశ్‌ముఖ్ గారి సంపాదకత్వంలో వెలువడిందా పుస్తకం. దాని పేరు **“బీమ్స్ ఫ్రమ్ మెహెర్‌బాబా ఆన్ స్పిరిట్యువల్ పెనోరమా”.** 74,75,76 పేజీలు చదవండి. మీకే తెలుస్తుంది. ప్రార్థనల మహిమ. ఏది మంచి ప్రార్థన? ఏదో వరం ఇమ్మని చేసేది ప్రార్థన కాదు. భగవత్ప్రార్థనలో మనల్ని మనం మరచిపోవాలి. పరాత్పరుని మనసారా కీర్తించాలి. భగవత్ శక్తికి ధీటుగా సాగాలి మన గానం. భగవంతుడు అనంతశక్తిమంతుడు. అనంత ఆనందమూర్తి. అన్ని రకాల ప్రార్థనలూ, భక్తి గీతాలనూ స్వీకరించే పరాత్పరుడు. భగవంతుడిని రెండు కళ్ళతో చూసి తరించాలని ప్రార్థించాలి తప్ప, ఏదో వరం ఇమ్మని, కోర్కెలు తీర్చమని ప్రార్థించడం తప్పు. స్వార్ధ ప్రేరిత ప్రార్థన నిజమైన ప్రార్థన కాదని బాబావారు స్పష్టంగా చెప్పారు.

ప్రార్థన వల్ల మనసు నిర్మలం అవుతుంది. వో అనిర్వచనీయమైన ఆనందంతో తేలిపోతుంది. మరి అవతారుని సమక్షంలో ప్రార్థనకు ఇంకా ఎంతో విశిష్టతవుంది. ఈ మాటని బాబా స్వయంగా చెప్పారు. “మీరు మనసు తేలిక పడాలని, నిర్మలం కావాలనీ ప్రార్థిస్తారు. కానీ అవతారుడు తన కోసం ప్రార్థన చేయడు. ఆయన మనస్సు ఎప్పుడూ నిర్మలంగానే వుంటుంది. మరి ఎందుకు చేస్తాడు అవతారుడు ప్రార్థన అంటే ఆయన ఇతరుల కోసం అంటే మీ కోసం ప్రార్థన చేస్తాడు”, అని చెప్పారు.

భావూ కల్చూరి వ్రాసిన లార్డ్‌మెహెర్ 20వ సంపుటి 67, 63వ పేజీ చదవండి. మీకే తెలుస్తుందీ సంగతి. లార్డ్‌మెహెర్ 19వ సంపుటిలో బాబా డాన్ ఇ - స్టీవెన్స్‌ల సంభాషణ కూడా చదవండి. బాబావారి 1955-56 నాటి సహవాస కార్యక్రమ విశేషాలు ఈ పుస్తకంలో దర్శనమిస్తాయి. ఈ సంగతి అలా వుంచి, బాబా- డాన్‌ల సంభాషణ విషయానికి వద్దాం. ఈ సంభాషణ వల్ల మనకు తెలిసేది ఏమిటంటే బాబావారు ప్రేమికులకి ఇచ్చే ప్రతి మాట అంత్యంత విలువైనవి. అణుబాంబు ఎంత శక్తివంతమో మీకు తెలుసు. కనీసం మీరు వూహించగలరు. బాబా తన ప్రేమికులకి చెప్పిన మాటలు, ఆయన చదవమన్న మాటలు, ఆధ్యాత్మిక అణు బాంబువంటివి. ఈ మాటని బాబావారే స్వయంగా డాన్ స్టీవెన్స్‌కి చెప్పారు. కాబట్టి బాబా చెప్పిన మాటలు, చదవమన్న మాటలు చదివితే, ఒక్కమాట కూడా అర్థం కాకపోయినా ఫరవాలేదు. ఎందుకు అంటే, బాబా చెప్పిన ప్రకారంగా చదవటం వల్ల ఆ మాటల వెనుక దాగిన ఆధ్యాత్మిక శక్తి కొంచెం వొంటబడుతుంది. ఆధ్యాత్మిక పురోగతికి ఈ





శక్తి చాలా అవసరం. ఈ సంగతిని బాబా స్వయంగా శెలవిచ్చారు. అంటే బాబావారి ప్రతి మాట మనకి శిరోధార్యం కావాలి. మరి పర్వద్గిగార్, పశ్చాత్తాప ప్రార్థనల్ని అవతార పురుషుడు స్వయంగా మనకు ప్రసాదించారు కాబట్టి, ఈ రెండు ప్రార్థనల్లోని ప్రతి మాటకి ఎంతో దైవీశక్తి వుంది.

డెహ్రాడూన్‌లో వున్న రోజుల్లో బాబా పర్వద్విగార్ ప్రార్థన చెప్పారు. అది 1953వ సంవత్సరం ఆగస్టు నెల. అప్పట్లో బాబా ప్రతి రోజూ “ భగవద్వచనం” ను ఏరుచ్‌కి పాయింట్ల రూపంలో చెప్తున్నారు. ఆ మహానుభావుడు ఆ పాయింట్లను విశదీకరిస్తూ రాత్రి పూట వ్రాసి, ప్రొద్దుటే బాబావారికి చూపించేవాడు. ఈ ఏరుచ్ నోట్సులో ప్రభువు మార్పులు చేర్పులు చెప్పి, కొత్త సంగతులు చెప్పేవారు. ఈ పుస్తకం డెహ్రాడూన్‌లో మొదలయినా 1954లో సతారాలో పూర్తయింది. ఈ సంగతి ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, అవతార పురుషుడు అతి ఉత్కృష్ట గ్రంథం “భగవద్వచనం” రచన జరుగుతున్న రోజుల్లోనే ప్రభుస్తుతి మానవాళికి కానుకగా అందించారని చెప్పడానికే. ఈ దృష్ట్యా కూడా పర్వద్గిగార్ ప్రార్థనకి ఎంతో విశిష్ఠ మహిమ వుందని వేరే చెప్పాలా.

మరి అవతారుడు పశ్చాత్తాప ప్రార్థన ఎందుకు చెప్పినట్లు? ఇదొక ధర్మ సందేహం. లోప రహితుడు, కామ క్రోదాది మానవ ఝంఝూటాలకు అతీతుడయినా సరే పశ్చాత్తాప ప్రార్థన ఎందుకు చెప్పారు. అంటే అందుకు కారణం వుంది. అప్పట్లో బాబా నవ జీవనంలో వున్నారు. సామాన్య మానవుడిగా కాలిబాటన నడుస్తున్నారు. అతి సాధారణ వ్యక్తుల్లో తానూ వొక్కడుగా బాబావారు ప్రసాదించారు ఈ ప్రార్థనని. అదీ ఎక్కడో తెలుసా? కుల్దాబాద్‌లో. ఈ వూరికి వో ప్రత్యేకత వుంది. ఇక్కడే సాయిబాబాకు గురువు దొరికింది. ఆ గురువాజ్ఞపై తపస్సుకు కూర్చున్నదీ ఇక్కడే. మేర్వాన్‌ని సాయి 1915లో షిర్డీలో చూశారు. అప్పుడు ఆయన మేర్వాన్‌ని ‘పర్వద్గిగార్’ అని ప్రకటించారు. పర్వద్గిగార్ అన్నది వో సూఫీ మాట. సర్వ రక్షకుడు, సర్వ పోషకుడు అని దీనికి అర్థం. హిందూ మతం ప్రకారం పర్వద్గిగార్ అంటే విష్ణు మూర్తి అని చెప్పాలి. ఈయన్ని పురుషం పురాణం అని వేదాలు ఘోషిస్తున్నాయి. పురుషం పురాణం అంటే పురాణ పురుషుడు, విష్ణువునే పురాణాలు పరాత్పరుడని కీర్తిస్తున్నాయి. సర్వోన్నతముడు ఆయన. అందుకనే ప్రభుస్తుతి - “వో పర్వద్గిగార్”, అంటూ నేటి యుగావతారుడైన మెహెర్‌బాబాని స్తుతిస్తున్నది.

*-తెలుగు స్వేశ్చానువాదం. -మ.రా.రా.*

## ప్రార్థనలు

అవతారుడు ఇచ్చిన ప్రభుస్తుతి, పశ్చాత్తాప ప్రార్థనలు ప్రతి నెలా పత్రికలో క్రమం తప్పక ప్రచురించాలని చాలాకాలంగా బాబా ప్రేమికులు కొందరు కోరుతున్నారు. అదే మాదిరి మరికొందరు ప్రార్థనల ప్రచురణ అవసరమా? అని వారించారు. ఈ రెంటి నడుమ డోలాయమానంలో ఉన్న సంపాదకవర్గానికి ఈ వ్యాసం చక్కని జవాబిచ్చింది.

**- ఎడిటర్**

# వీరందరికో ఆదర్శం

మెహెర్‌బాబా మాస పత్రిక రాష్ట్రంలో గల 23 జిల్లాల్లోని **ZGLS** గ్రంథాలయాలకు ప్రతి నెలా స్థానిక పాఠకుల సౌలభ్యం కోసం పంపుతున్నాం. అలాగే, దక్షిణాదిన గల బెంగళూరు, చెన్నై, తిరువనంతపురం, పాండిచ్చేరి రాష్ట్ర గ్రంథాలయాలకు మెహెర్‌బాబా పత్రిక క్రమం తప్పక గత నాలుగైదేళ్ళుగా పంపుతున్నాం. మీరొకమారు ఆయా గ్రంథాలయాలకు వెళ్ళితే, స్థానిక గ్రంథపాలకులతో బాబా పుస్తకం గురించి వాకబు చేయగలరు. **హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ బి.క్రిష్ణయ్య, రిటైర్డ్ సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్,** రాష్ట్రంలోని గ్రంథాలయాలతోపాటు, మరో ఒకరిద్దరి నూతన ప్రేమికలకు, అంతా కలిపి ఓ 30 మందికి ప్రతి ఏటా వార్షిక సభ్యత్వం పంపుతున్నారు. అలాగే, ఓ యువ బాబా ప్రేమికుడు తన పేరు చెప్పొద్దు అన్నారు. ఈతను తన నెల జీతంలో ప్రతి నెలా రు.500/- చొప్పున బాబా పత్రిక ఖర్చులకై జమ చేయగలనని, గత కొన్ని నెలలుగా ఇస్తున్నారు. ప్రస్తుతానికి ఇంతేకానీ- **ఈ జాబితాలో మీరూ చేరాలని మా ఆకాంక్ష. పత్రిక ఆర్థిక పరిపుష్టికి వీరెందరికో ఆదర్శం కదా!**

# శీతల చరణం



శీతల చరణం- కోమల చరణం
మధుర చరణం- మెహెరు చరణం ॥శీ॥

మెహెరు చరణం పరమ శరణం
పాప హరణం - భవ తరణం ॥శీ॥

చరణ స్మరణం - జ్ఞాన స్ఫురణం
మాయా మరణం - జాగరణం ॥శీ॥

*- శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి*









# నివాళి

మా తల్లిగారు శ్రీమతి సుశీలాకృష్ణ (1999 జనవరి 4) - అలాగే ఆమెకు తమ్ముడు, మా మేనమామ మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు, శ్రీ దశిక ప్రసాదరావు (2004 జనవరి 23) బాబాలో ఐక్యమయ్యారు. వారిని 2009 జనవరి సంచిక దార్వా స్మరించుకుంటున్నాం.

మా తల్లి- సుశీలా కృష్ణ స్వీయ రచనలో వెలువడిన చక్కని పాట **"నిన్ను మరచి ఉండ లేనయ్యా"** అని అవతారుడిని ఆమె స్మరిస్తూ ఆలాపించే కీర్తనను, ఆమెను స్మరించుకుంటూ ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించగలరు. **- ఎడిటర్**

**భూలే బిసరే గీత్**

## "నిన్ను మరచి ఉండ లేనయ్యా"

నిన్ను మరచి ఉండ లేనయా,
పింపలవాసా, నిన్ను మరచి ఉండలేనయా,
నిన్ను మరచి ఉండలేను, కన్న తండ్రివగుటచేసి,
ఎన్న బోకు చేసిన నేరములను,
షిరీను కుమార మెహెరు బాబా ॥నిన్ను॥

సర్వమునకు కర్త నీవె,
సర్వమునకు భోక్త నీవె,
సర్వమునకు ఆర్త నీవు,
పరమ పురుష మెహెరు బాబా... ॥ నిన్ను॥

పూనా వాస మెహెరు బాబ,
నీవె నీడ మాకు బాబా,
కావుమయ్యా శరణు, శరణు, దేవ, దేవ.
మెహెరు బాబా... ॥ నిన్ను॥

# జమా ఖర్చులు

**2009 జనవరి నుండి డిశంబరు వరకూ**

| జమలు | | ఖర్చులు | |
|---|---|---|---|
| 1. వార్షిక సభ్యత్వం | 38,700.00 | ప్రింటింగ్ చార్జి | 79,140.00 |
| 2. డొనేషన్లు | | పోస్టేజి | |
| కాకి వేంకటేశ్వరరావు, ఏలూరు | 1000.00 | | |
| డా॥ కె. సుబ్రహ్మణ్యం | 500.00 | 50పై చొప్పున | 7200.00 |
| సురేంద్ర, శ్యామల | 1116.00 | డిటిపి చార్జీ | |
| ఎం. శ్రీనివాసరావు, నా.సాగర్ | 400.00 | | |
| ఇతరులు | 4216.00 | రూ.600X12 నెలలు | 7200.00 |
| 3. మెహెర్ దర్శన్ అమ్మకం – | | | |
| ఇ.నర్సింహ మూర్తి, విశాఖ | 500.00 | మెహెరాబాద్‌లో | |
| 4. పోస్టల్ రాయితీ | 2745.00 | | |
| లోటు | 44,713.00 | ఎగ్జిబిషన్ స్టాల్ ఖర్చు | 350.00 |
| | **93,890.00** | | **93,890.00** |

**జమలు:** వార్షిక సభ్యత్వం రూపేణా కొందరు 100/- మరికొందరు 200/- పంపినారు. 2009 జనవరి నుండి డిశంబరు దాకా మొత్తం వార్షిక సభ్యత్వం పంపినవారు 377 మంది. కాగా మాస పత్రికకు రూ.10,477/- విరాళాలుగా అందినాయి.

**ఖర్చు:** 2009 జనవరి నెలలో 1400 కాపీలు , ఫిబ్రవరి,మార్చి, ఏప్రిల్ నెలలో 1600 కాపీలు చొప్పున ప్రచురించడమైంది. మే నుండి డిశంబరు నెల వరకూ 1300 కాపీలు ప్రచురించడమైంది. ప్రతి 1000 సంచికలకు రూ 4800/- రూపాయలు చొప్పున ప్రతి అదనపు 100 పత్రులకు రు.480/- చెల్లించడమైంది. ఐతే, పత్రిక ప్రారంభం నుండి గత సంవత్సరం 2008 డిశంబరు వరకూ 1000 ప్రతులకు రూ. రూ 4400/- రూపాయలు మాత్రం చెల్లించడమైంది. ఈ ఏడాది ధరవరుల దృష్ట్యా రూ 4800/- గా రేటు పెంచగా చెల్లించుటకు అంగీకరించవల్సివచ్చింది.

హైదరాబాద్‌లోని శ్రీ సాయి శ్రీనివాస ప్రింటర్స్, ఖైరతాబాద్ ఫోన్: 040-23392566 వారు పత్రిక ప్రారంభపు సంచిక నుండి నేటి వరకూ ప్రతినెలా ప్రింట్‌చేసి అందజేస్తున్నారు. కాగా, మొత్తం **ఖర్చు** రూ.93,890/-. జమలు రూ.49,177/-. కాగా లోటు **రూ.44713/-** . ఈ ఏడాది దీన్ని భారీ లోటుగా పేర్కొనాలి. గత ఏడాది వార్షిక సభ్యత్వం రూపేణా రూ. 57,105/- మొత్తం 537 మంది చెల్లించారు.





**జీవిత సభ్యులు**

1. 2009 ఏడాది మొత్తం జీవిత సభ్యత్వం రూ. 85,120/- అందినాయి.

2. జీవిత సభ్యులు చెల్లించిన మొత్తాన్ని నేరుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, **(ఐ.ఓ.బి)** సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్‌లో ఫ్లెక్సీ- ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో జమ చేయబడుతోంది. అకౌంట్ నెం. **SB-SLVRI ACCOUNT NUMBER : 29152**

3. బ్యాంకు డిపాజిట్‌లపై వచ్చే వడ్డీని సయితం నేటివరకూ పత్రికా ఖర్చులలో వినియోగించలేదని మనవి. జీవిత సభ్యత్వం చెల్లించిన వారి వివరాలన్నీ ఎప్పటికప్పుడు ప్రతి నెలా మెహెర్‌బాబా సంచికలో ప్రచురిస్తూ సంబంధితులందరికీ తగిన సమాచారం అందజేస్తున్నాము.

**బ్యాంకు ఖాతాలలో జమ అయిన నగదు- వడ్డీలతో కల్పి వివరాలు (12.01.2010 నాటికి)**

**1. పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్స్ స్కీమ్**

అకౌంట్ నెం.13832, ఎర్రమంజిల్ పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్‌లో 23.1.2006 నందు **రూ.3,00,000/-**
కాగా ఈ డిపాజిట్‌పై ప్రతి నెలా రూ. 2000/- వడ్డీ వస్తుండగా దానిని అదే పోస్టాఫీసులో రికరింగ్ డిపాజిట్ పథకం అకౌంట్ నెం.682894లో జమ చేయబడుతున్నది.

23.1.2006 నుండి 31.12.2008 వరకు మొత్తం వడ్డీ రూపంలో జమయినది. **రూ.94,106/-**

**2. డొనేషన్స్ రూపంలో** శ్రీమతి ఎమ్.శారద, యాప్రాల్ యిచ్చిన విరాళం రు.10,000/- మరియు జీవిత సభ్యులు పంపిన నగదు రూ.10,000/- తో జతచేసి మొత్తం **రు.20,000/-**
ఎస్.బి.హెచ్, యం.సి.హెచ్. బ్రాంచ్, టాంక్‌బండ్ రోడ్, ఎఫ్.డి.నెం.675994 నందు 33 నెలలకు గాను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడమైంది. దీని మెచ్యూరిటీ వాల్యూ రూ.27,070/-.

**3. మంత్లీ ఇన్‌కమ్స్ స్కీమ్** అకౌంట్ నెం. 8062844 బొలారం పోస్టాఫీస్‌లో 04.12.2009 నాడు డిపాజిట్ చేసినది **రూ.3,66,000/-**
కాగా, ఈ డిపాజిట్‌పై ప్రతి నెలా రూ. 2,600/- వడ్డీ వస్తుండగా దానిని అదే పోస్టాఫీసులో రికరింగ్ డిపాజిట్ పథకం అకౌంట్‌లో జనవరి 2010 నుండి జమ చేయబడుతున్నది.
కాగా 04.12.2009 నుండి 4-1-2010 వరకూ జమ అయిన వడ్డీ **రూ. 2,600/-**

**రూ. 7,82, 000/-**

**పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్స్ స్కీమ్ అకౌంట్ నెం. 8062844 బొలారం పోస్టాఫీసుకు సంబందించి మరిన్ని వివరాలు** -గత ఏడాది ఆంధ్రాబ్యాంక్, గగన్‌విహార్ బ్రాంచ్‌లో రూ. 2,45,000/- ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంట్ నెం. 206659 నందు ఒక సంవత్సరానికి (12.09.2008 నుండి 16.10.2009 వరకు) గాను నిల్వ చేయడమైంది. దీని మెచ్యూరిటీ వాల్యూ రూ.2,72,984/-. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ 16.10.200నాడు మెచ్యూరిటీ అయిన పిదప **ఐ.ఓ.బి,** సైనిక్‌పురి బ్రాంచ్, ఫ్లెక్సీ- ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో జమ చేయడమైంది. అనంతరం 4.12.2009 నాటికి **ఐ.ఓ.బి,** సైనిక్‌పురి బ్రాంచ్,ఫ్లెక్సీ- ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో జమయి వున్న మొత్తం రూ. 3,73,940.66 పైసలు నుండి, రూ. 3,66,000/- విత్‌డ్రా చేసి పోస్టాఫీస్ **మంత్లీ ఇన్‌కమ్స్ స్కీమ్** అకౌంట్ నెం. 8062844 బొలారం పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేయడమైంది.

కాగా ఈ డిపాజిట్‌పై ప్రతి నెలా రూ. 2,600/- వడ్డీ వస్తుండగా దానిని అదే పోస్టాఫీసులో రికరింగ్ డిపాజిట్ పథకం 2010 జనవరి నెల నుండి జమ చేయబడింది. ఈ పోస్టాఫీసు డిపాజిట్ సమయంలో పోస్టలు ఏజెంటు తనవంతుగా 0.75% రాయితీ రూపేణా ఇచ్చిన మొత్తం రూ. 2,745/- ను పత్రిక ప్రింటింగు ఖర్చులకు వినియోగించడమైనదని మనవి. ఈ వివరాలన్నీ ఎప్పటికప్పుడు మెహెర్‌బాబా మాస పత్రికలో పాఠకులకు తెలియజేసి, వారి ఆమోదం పొందేలా ప్రచురించడమైంది. పత్రికా నిర్వహణలో ప్రతి ఏటా రమారమిన రు.30 వేలు నుండి రు. 40 వేలు లోటు వస్తున్నప్పటికీ, ఆ లోటును పత్రిక వ్యవస్థాపకులు శ్రీ దశిక ప్రసాదరావు గారి కుమారుడు శ్రీ దశిక మెహెర్‌బాబా, (యు.ఎస్.ఎ.) భర్తీ చేస్తున్నాడని మనవి.

## మరో రెండు ముఖ్య విషయాలు

మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపనలో ఎలాంటి లాభాపేక్ష లేదు. జీవిత సభ్యత్వం చెల్లించిన వారి వివరాలు ప్రతినెలా పత్రికలో ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్నాం. జీవిత సభ్యత్వం చెల్లించిన వారికి పత్రికా నిర్వహణలో ఏదేని కారణంగా వారి చెల్లించిన నగదు వాపసు కోరితే అసలు మొత్తాన్ని వడ్డీలేకుండా వాపసు తక్షణం పంపగలమని విజ్ఞప్తి చేస్తున్నాము.

వార్షిక, జీవితసభ్యులు సంఖ్య క్రమేణా పెరుగుతున్న కారణంగా పాఠక మహాశయులందరి పక్షాన శ్రీ ఎస్. మహేశ్వర రావు, సికింద్రాబాద్ ఫోన్.-040-27964050, 9441218841 గారి ద్వారా జమా-ఖర్చులన్నింటినీ మరోమారు పరిశీలింపజేయడమైందని తెలియజేసుకుంటున్నాము. మీ అభిప్రాయాలు - సూచనలు సలహాలు మాకెల్లప్పుడూ మార్గదర్శకాలు.

పైన పేర్కొన్న జమా ఖర్చుల వివరాలు, బ్యాంకు నిల్వలు, పోస్టాఫీసు-బ్యాంక్ పాస్‌బుక్కులు, జీవిత, వార్షిక సభ్యుల అడ్రస్సులు అన్నీ www.srimeherbaba.com లో ఉంచడమైంది. దయచేసి మెహెర్‌బాబా వెబ్‌సైట్‌ను సందర్శించగలరు. పత్రికలో స్థలాభావం వల్ల ప్రచురించడం వీలుకాలేదని పాఠకులు దయచేసి గమనించగలరు.

## విజ్ఞప్తి

మీరు ఇటీవల చదివిన, బాబా సాహిత్యంలోని ఏదేని ఒకటి/రెండు అంశాలు మీకు నచ్చితే, ఆ అంశాలు బాబా ప్రేమికులందరికీ ఆసక్తికల్గించేదిలాగా వుంటే, ఆ సాహిత్యం ఇంగ్లీషులో వున్నాసరే- యధాతథంగా జిరాక్స్ ప్రతులు మాకు పంపండి!! మీ పేరున పలువురు పాఠకులకు అందజేసే ప్రయత్నం చేద్దాం!!

ఆ ప్రతులు మాకు పంపేముందు ఇంగ్లీషు మాలంకు సంబంధించిన సమాచారం క్లుప్తంగా తెలియజేయ్యాల్సింది. - ఎడిటర్





## ఎర్ర అక్షరాల అడ్రస్సులు

ఎర్ర అక్షరాల అడ్రస్సులతో గత ఆరు నెలలుగా మెహెర్‌బాబా సంచికలు సుమారు 200 మందికి పైగా పంపుతున్నాము. **వాటినన్నింటినీ మార్చి 2010 నుండి నిలుపుదల చేయవలెనని నిర్ణయించినట్లు తెలియజేస్తున్నాం.**

ఆయా అడ్రస్సులు సరైనవో కావో? పుస్తకాలు సక్రమంగా బట్వాడా అవుతున్నాయో? లేదోనన్న మీమాంశ కూడా మాకు కల్గింది. మీ అడ్రస్సు స్లిప్పులు సరిచూసుకుని, వాటిలో ఏమైనా తప్పొప్పులుంటే మాకు తక్షణం తెలియపరచవల్సింది. మీ పోస్టలు పిన్ కోడ్ కూడా తెలియజేయవల్సింది. **మాఅడ్రస్సు** : ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ, సికింద్రాబాద్- 500087 ఫోన్: 99595-53218, ఇమెయిల్: krishnanandm@yahoo.com.

## ఆకుపచ్చని అడ్రస్సులు

జీవిత సభ్యత్వం మొత్తంలో సగం అంటే రూ.500/- మాత్రం చెల్లించిన వారందరికీ ఆకుపచ్చని రంగు అడ్రస్సు స్లిప్పులు అంటించి సుమారు నూరుమందికి మెహెర్‌బాబా సంచికలు పంపుతున్నాం. దయచేసి వారి రెండవ విడత రూ.500/- కూడా పంపి సహకరించవల్సింది.

## పత్రిక పదివేల సైన్యంబు

మెహెర్‌బాబా పత్రికను చదవండి! మెహెర్ నామవ్యాప్తికి దోహదపడండి. ఒక్కొక్కరూ ఐదుగురినైనా క్రొత్త సభ్యులుగా చేర్పించండి!!

మీ స్నేహితులు, బంధువులను ముందుగా ఇందులో ఎంపిక చెయగలరు.

### హైదరాబాద్ ఎగ్జిబిషన్‌లో మెహెర్‌బాబా స్టాలు

ప్రతి ఏడాది మాదిరిగానే హైదరాబాద్‌లో పారిశ్రామిక ఎగ్జిబిషన్‌లో అవతార్ మెహెర్‌బాబా స్టాలు ఏర్పాటు చేసినట్లు నోరి సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 7న డా॥ మీనాక్షమ్మ బాబా స్టాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

ఎగ్జిబిషన్‌కు విచ్చేసే బాబా ప్రేమికులు మెహెరుని స్టాలు తప్పక సందర్శించవలెనని శ్రీ నోరి కోరారు. ఎగ్జిబిషన్‌లో మిని రైల్వే స్టేషన్‌కు దగ్గర్లో సాయిబాబా దేవాలయం ప్రక్కగా మెహెర్‌బాబా స్టాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ విషయంలో మరిన్ని వివరాలకు శ్రీ నోరి సూర్యనారాయణ, 040-24617119 సంప్రదించగలరు.

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

**బా**బా యొక్క నిస్స్వార్ధ సేవ అతిమానుషమైన ప్రేమ ఈ రెండును ఎప్పుడైనా గమనించే వారికి కూడా వాటి యొక్క ప్రభావం విశదమగుచుండును. మస్తులతోను, అధ్యాత్మికంగా పురోభివృద్ధి సాధించినవారితోను, పిచ్చివారితోను బాబా చేసేటటువంటి పనులయొక్క ఉద్దేశ్యము ఆయన గావించే బాహ్య శుశ్రూషను అధిగమించి అంతర్యంలో ఏదో ఆధ్యాత్మిక రహస్యంతో కూడి ఉండునని బాబా యొక్క శిష్యులు ఎప్పుడూ అభిప్రాయపడుచుందురు. దురదృష్టవశాత్తు ఇది సరియైన అభిప్రాయమే అని చెప్పుటకు సాధ్యపడదు. ఎందువల్లననగా ఈ విషయమును గురించి బాబాను అడిగినపుడెల్ల ఆయన మౌనముగానే యుందురు. లేదా ఆయన జవాబులు ఏదో ప్రశ్నను తప్పించుకొను విధంగా ఉంటూ ఇదమిత్థమని తేల్చి చెప్పుటకు ఆయనకు ఇష్టములేదని తెల్లమగుచుండును. అయినను పై అభిప్రాయము పోలేదు సరికదా రాహూరిలో మొదటి రోజులలో ఉన్నతస్థితి యందున్న మస్తులతో చేసిన కార్యములు వెంటనే బహిరంగ ఫలోన్ముఖములు గాకపోయినను బాబా కార్యక్రమముల ఫలితములు అదృశ్యముగా కాలగర్భమునందు శాశ్వతముగా నుండునని నమ్మకము బలవత్తరమగుచున్నది. ఈ విషయమును గురించి బాబావారలను తాను ప్రేమించుచున్నట్లును వారు తనను ప్రేమించుచున్నారనియును మాత్రము చెప్పుచుండును. తాను వారికి సహాయము చేయచున్నట్లును తనకు వారు సహాయము చేయుచున్నారనియు చెప్పును. ఈ సంగతి ఇంతమాత్రముతో వదలి పిచ్చి ఆశ్రమ మందున్న ప్రధానమైన వారిని గురించి వేడుక కలిగించే వారి గురించి కొన్ని సంగతులు చెప్పెదను.

రాహూరిలో ఆశ్రమము తెరువగానే మహమ్మదు ఇక్కడికి తీసుకొని రాబడెను. ఇతడు నిజమైన మస్తు. రెండవ అధ్యాయమునందు వివరంగా ఇతని గురించి చెప్పబడినది. బాబా అయిదుగురు యిస్టులలో ఇతడొకరు.

మహమ్మదుగాక ఇంకా నలుగురు అసలు మస్తులు ఈ పిచ్చాశ్రమంలో కలరు. అర్జున్, దగ్గుబువా, లాల్ సాహెబ్, మరినాల్గవవాడు బొంబాయినుంచి తీసికొనిరాబడి కొద్ది రోజులు మాత్రమే ఆశ్రమమునందుండెను. బాబాచే ప్రప్రథమంగా స్వయంగా స్నానం చేయించబడిన మస్తు అతడే. అర్జున్ మెహెరాబాద్‌లో ఆశ్రమమునందు తరువాత రోజులలో చేరెను. చిందరవందరగా నుండెడి పొడుగాటి నల్లని జుట్టునిబట్టి, పొడుగుగా పెంచుకొనిన చేతివ్రేళ్ళ గోళ్ళనుబట్టి సులభముగా అర్జున్‌ను గుర్తించవచ్చును. ఈ చిహ్నములను రెండునూ అతడు కత్తిరించనీయడు. అతనికి విపరీతమయిన దాహముండెడిది. ప్రతిరోజు రెండు పెదబకెట్ల నీరు త్రాగుచుండెడివాడు. అయితే అతడు





మోతాదయిన మస్తు.

దగ్గుబువా రాహూరిలో చేరెను. అతనికి భావు అని పిలిస్తే యిష్టముగా నుండునట్లు కనిపించెడిది. ఎందువల్లననగా అట్లు పిలిచినపుడు భుజములెగురవేసి తనను తానే కౌగలించుకొనుచూ ఆనందముగా నుండెడివాడు. ముందుటిరోజులలో ఆశ్రమ వృక్షములమీద కెక్కి కొనవరకు వెళ్ళి లేత కొమ్మలను గట్టిగా పట్టుకొని కూర్చొని నాలుగయిదు గంటలసేపు ప్రతిదినము గడుపుచుండెడివాడు.

ఆశ్రమము మెహెరాబాదుకు మార్చినపుడు అతడు ఆశ్రమ ఆవరణలో ఒక చోటినుండి ఇంకొకచోటికి మట్టిగడ్డలు మోసుకొనివెళ్ళి పడవేసే అలవాటు చేసుకొనెను. కొన్నాళ్ళు ఆశ్రమ భవనమందలి ప్రధానమయిన చావడి ఉండగలిగినంత, ఉండవలసినంత శుభ్రముగా లేదని అనుకొనుచుండుటచేత గాబోలు ఎక్కడనుంచో గబగబవచ్చి ఒకచీపురుతో చావడియంతయు తుడుచుచుండెను. చావడిలోనున్న వారికిది అంతరాయము కలిగించెడిది. తుడుచునపుడు అడ్డముగా పండుకొనియున్న వారిని లేవగొట్టి మరీ తనపని కానిచ్చెడివాడు. ఇతడుకూడా మితంగా ఉండే మస్తే.

లాల్‌సాహెబ్ రాహూరిలో చేరెను. అతడు బాబా పాదముల మీదపడి మనః పూర్వకంగా ఆయనను కౌగలించుకొని భగవంతుడని పిలిచేవాడు. పుంజియాకి లాల్‌సాహెబ్ గొప్ప స్నేహితుడు. అతడు వట్టి వెఱ్ఱి నాగన్న. అతని గురించి ఇంకా చెప్పెదను. ఒక రైలు పెట్టెనిండా బంగారము నగలు అన్నిరకముల సొమ్ములు తెచ్చి అతనిని ఒక రాజుకూతురితో పెళ్ళి చేస్తానని చెప్పుచుండెడివాడు. జేబులో చెయ్యిపెట్టి తనవద్ద ఒక కోటి రూపాయలున్నాయని చెప్పుచూ ఇప్పుడు జేబులో నుంచి తీసియిమ్మంటావా అని పుంజియాని అడుగుచుండును. దానికి “వద్దు ఇప్పుడప్పుడేకాదు” అని అతడు జవాబు చెప్పెడివాడు. లాల్‌సాహెబ్ మంచిమస్తు. 1940లో ఆశ్రమం మూసివేసినపుడు అతడు నాసిక్ పంపబడెను. (వేఫేరర్స్ రచించిన నాటికి అనగా 1948నాటికి) ఇప్పటికి అతడు నాసిక్‌లో ఉన్నాడు. అక్కడ అతనిని అందరూ గౌరవింతురు.

బొంబాయినుండి కొద్దిరోజుల కొరకు తీసుకొని వచ్చిన మస్తుకు వంటినిండా బూడిద ఉడికించిన సున్నం పూసుకొనుట అలవాటు. నిజమైన మస్తులలో ఇతనినే ప్రథమంగా బాబా స్నానం చేయించిరి.

పుంజియా ఈ పిచ్చివారందరిలో ఎక్కువ ముచ్చటైన మనిషని చాలా సౌమ్యుడని చెప్పవచ్చుననుకుంటాను. అతను శుద్ధ పల్లెటూరుబైతు. అతను మనిషంటే పెరిగేడు కాని మనస్సు పెరగలేదు. అయితే యేం చెలిమికి అతడు చాలా పసందైనవాడు. అతని స్వస్థలం రాహూరియే. మొట్టమొదట ఆశ్రమానికి తీసుకురాబడిన వాడతడే. ***(సశేషం)***

# జీవిత సభ్యత్వం

## 2009 డిశంబర్ - జనవరి నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | డిశంబరు 09 | శ్రీమతి నార్ల తారాబాయి, విఠల్, హైద్రాబాద్ | రు. 1000.00 |
| 2. | డిశంబరు 09 | శ్రీ సి.హెచ్.మెహెర్ మధు, హైదరాబాద్ | రు. 500.00 |
| 3. | డిశంబరు 09 | శ్రీ జి.జనార్ధన్ రావు, విజయనగరం | రు. 500.00 |
| 4. | డిశంబరు 09 | శ్రీ పి.వి. రమణరావు, భిలాస్‌పూర్ | రు. 500.00 |
| 5. | జనవరి 10 | శ్రీ కొలిశెట్టి సాంబశివరావు, నల్గొండ. | రు. 1000.00 |
| | | మొత్తం | **రు. 3,500.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. ఒక్క పైసా కూడా పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించలేదు.
4. జీవిత సభ్యత్వం చెల్లించిన సభ్యులు తాము ఎప్పుడు పత్రిక వద్దని కోరితే, తక్షణం, వారు చెల్లించిన జీవిత సభ్యత్వం మొత్తం, వడ్డీ లేకుండా అసలు వాపసు ఇవ్వడమవుతుంది.
5. వార్షిక సభ్యత్వం రూ.100/- 5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.
   మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు

మా అడ్రస్: **ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**





# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వద్విగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వావు.
గంభీరుడవు,
గుణములు లేని వాడవు,
నీవు అపరిమితుడవు,
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేనివాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతట గలవు,
నీవు అన్నింట నున్నావు
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకములలోనున్నానవు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయలను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య,
జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోన్నతుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు, అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురామజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.